మన క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...








Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :139 | శనివారం 19 ఏప్రిల్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-


# గ్రూప్-1 పరీక్షను రద్దు చేయండి

## సీఎం రేవంత్ రెడ్డికి కవిత బహిరంగ లేఖ


2 లో

తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్-1 పరీక్షల నిర్వహణపై అభ్యర్థుల్లో నెలకొన్న ఆందోళనలకు తోడుగా, ఎమ్మెల్సీ కల్వకుంటల కవిత కూడా ప్రభుత్వ తీరును గట్టిగా ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆమె రాసిన బహిరంగ లేఖ ఇప్పుడు చర్చకు కేంద్రంగా మారింది. ఈ లేఖలో గ్రూప్-1 నోటిఫికేషన్‌ను రద్దు చేసి, పరీక్షలను తిరిగి నిర్వహించాలని ఆమె స్పష్టంగా డిమాండ్ చేశారు.కవిత లేఖలో పేర్కొన్న ప్రకారం, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వేలాది మంది నిరుద్యోగుల భవిష్యత్తు గందరగోళంలో పడిపోయిందని విమర్శించారు. ఉద్యోగ నియామకాల విషయంలో పారదర్శకత, న్యాయమైన విధానం పాటించబడలేదని పేర్కొన్నారు.

# వ్యవసాయాన్ని పండగలా మార్చింది కాంగ్రెస్సే: మంత్రి దామోదర


2 లో

వ్యవసాయం అంటే దండగ కాదు పండగలా మార్చింది కాంగ్రెసేనని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శుక్రవారం రాయికోడ్ ఆత్మ కమిటీ చైర్మన్ నలచేరు కచూర్ రావు, 23 మంది సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి దామోదర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. వ్యవసాయాన్ని పండగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు.

# పేదల ప్రభుత్వం ఇది.. వారి సంక్షేమమే లక్ష్యం

**పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత**

**భూములపై న్యాయం కోసం భూభారతి చట్టం**

**సన్నబియ్యం పంపిణీపై దుష్ప్రచారం : మంత్రి సీతక్క**


2 లో

ములుగు జిల్లా వెంకటాపూర్‌లో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని కళ్లముందుంచుకుని పనిచేస్తుందని స్పష్టం చేశారు. పేదలకు నిత్యం తోడుగా నిలబడే సంకల్పంతోనే ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తోందని ఆమె తెలిపారు. పేదింటి బిడ్డలకు సన్నబియ్యం అందిస్తే.. ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు అసహనంతో రెచ్చిపోతున్నారని ఆమె మండిపడ్డారు.

# తెలంగాణకు భారీ గేమ్ ఛేంజర్ డీల్..

**రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనలో మాస్ అట్రాక్షన్: రూ .10,500 కోట్లు విలువైన ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఒప్పందం!**

**రేవంత్ సర్కార్ సూపర్ మూవ్: టోక్యోలో ఏఐ డేటా క్లస్టర్‌కు త్రైపాక్షిక ఎంవోయూ!**

**తెలంగాణకు డేటా సెంటర్లలో దూకుడు: హైదరాబాద్‌ను దేశీయ హబ్‌గా తీర్చిదిద్దే రేవంత్ విజన్!**

**హైదరాబాద్‌కు కొత్త గేమ్‌చేంజర్: ఎన్‌టీటీ డేటా-నెయిసా ?10,500 కోట్ల డేటా క్లస్టర్ ప్రాజెక్ట్!**

**ఇండియా లోకేషన్‌కు ఇంటర్నేషనల్ రికగ్నిషన్: హైదరాబాద్‌లో ఏఐ క్లస్టర్‌పై సంతకాలు పూర్తి!**

**రేవంత్ రెడ్డి స్పీడు టాప్ గేర్‌లో: రెండు రోజుల్లోనే మూడు భారీ పెట్టుబడుల ఒప్పందాలు!**


2 లో

జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం రాష్ట్రానికి భారీ పెట్టుబడులను సాధించడంలో దూసుకెళ్తోంది. మొదటిరోజున ప్రముఖ వ్యాపార సంస్థ మరుబెనీ సంస్థ దాదాపు రూ. 1,000 కోట్ల పెట్టుబడితో ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఇక రెండో రోజు టాప్ గేర్‌లో దూసుకెళ్లిపోతోంది. ఇందులో భాగంగా.. తోషిబా కార్పొరేషన్ యొక్క అనుబంధ సంస్థ ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా (టీటీడీఐ) రూ. 562 కోట్లతో తయారీ కంపెనీ పెట్టేందుకు ఒప్పందం కుదుర్చుకుంది.

ఇక.. వీటితో పాటు.. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఐటీ సేవల రంగంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఎన్‌టీటీ డేటా , అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫస్ట్ క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ నెయిసా నెట్‌వర్క్స్ సంయుక్తంగా హైదరాబాద్‌లో అత్యాధునిక ఏఐ డేటా సెంటర్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చాయి.

# విచారణ చేస్తరా? కుమ్మక్కయినట్లేనా?


2 లో

- కంచ భూముల్లో కాంగ్రెస్ విధ్వంసాన్ని కేంద్రం ఆపాలి
- రాష్ట్ర ప్రభుత్వ అక్రమాలపై విచారణ చేయాలి
- లేదంటే రెండు పార్టీలు కుమ్మక్కైనట్టే భావిస్తం
- ప్రధాని మోదీకి మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్
- 'హెరాల్డ్'పై రేవంత్ మౌనం వెనుక మర్మమేంటని ప్రశ్న

# నంబర్ 2 అనేది మిథ్య..

## 6 నెలల్లో 2 నుంచి 2 వేలకు పడిపోయా..!

### సాయిరెడ్డి సంచలనం..


2 లో

వైసీపీలో నేను నంబర్ 2 అనేది మిథ్య.. దయచేసి పార్టీలో నంబర్ 2గా ఉన్న వ్యక్తి వైఎస్ జగన్‌ను మోసం చేసి వెళ్లిపోయారని రాయకండి అని విజ్ఞప్తి చేశారు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి.. లిక్కర్ స్కాం కేసులో సిట్ విచారణ తర్వాత మీడియాతో మాట్లాడిన ఆయన.. సిట్ అడిగిన ప్రశ్నలు.. తాను చెప్పిన సమాధానాలు వెల్లడించారు..

# డూప్లికేట్ గాంధీ కుటుంబానికి చట్టాలు వర్తించవా..?


2 లో

- డూప్లికేట్ గాంధీ కుటుంబం అంటూ బండి సంజయ్ ఫైర్
- వక్ఫ్ ఆస్తుల దుర్వినియోగంపై సంజయ్ విమర్శలు
- AIMIM-కాంగ్రెస్ బంధంపై బీజేపీ ఘాటైన వ్యాఖ్యలు

# రజాకార్ల గురించి ఇంకెన్నాళ్లు మాట్లాడతారు?: మహేశ్‌కుమార్ గౌడ్


2 లో

భాజపా నేతలు ఇంకెన్నాళ్లు రజాకార్ల గురించి మాట్లాడతారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ మండిపడ్డారు. వాళ్లు మతం గురించి తప్ప.. అభివృద్ధి గురించి ఎప్పుడైనా మాట్లాడారా? అని ప్రశ్నించారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ భాజపా తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సైబర్ క్రైం పోలీసులకు బీఆర్ఎస్ వాళ్లే కనిపిస్తున్నారు..! : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్




2 లో

సైబర్ క్రైం పోలీసులపై బీఆర్ఎస్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. అధికార పార్టీకి పోలీసులు వత్తాసు పలుకుతూ.. ప్రతిపక్ష పార్టీపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.

## నేటిమాట


"ఒకరిని మించాలనే ధ్యాస కాదు, నిన్నటి నిన్న నువ్వు మించాలనే ధ్యాస కలిగి ఉండు."



\- సద్గురు

# రోహిత్ వేముల చట్టాన్ని రూపొందించండి..

## కర్నాటక సీఎంను కోరిన రాహుల్ గాంధీ


2 లో

విద్యా వ్యవస్థలో కుల వివక్షను నిర్మూలించేందుకు రోహిత్ వేముల చట్టాన్ని రూపొందించాలని కర్నాటక సీఎం సిద్ధరామయ్యను కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కోరారు. ఈ నేపథ్యంలో ఆయన ఓ లేఖ రాశారు. కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం ఆ చట్టాన్ని రూపొందించాలని కోరారు. తన జీవిత కాలంలో బీఆర్ అంబేద్కర్ కూడా కుల వివక్ష ఎదుర్కొన్నారని తన లేఖలో రాహుల్ హైలెట్ చేశారు. అంబేద్కర్ ఎదుర్కొన్న వివక్షను రాహుల్ తన లేఖలో ప్రస్తావించారు. తమ వద్ద ఆహారం ఉన్నా.. అంటరానివాళ్ల కావడంతో నీళ్లు ఎవరూ ఇవ్వలేదని, దీంతో తిండి తినలేకపోయినట్లు అంబేద్కర్ స్టోరీని రాహుల్ గుర్తు చేశారు.

# ఏపీకి మరో భారీ ప్రాజెక్టు..! ఏకంగా రూ.60 వేలకోట్లు..


2 లో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో భారీ ప్రాజెక్టు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే గ్రీన్ ఎనర్జీ రంగంలో ఏపీకి కొన్ని కీలక పెట్టుబడులు వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో భారీ ప్రాజెక్టు కూడా ఏపీకి వస్తుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మైనింగ్ సంస్థ అయిన రియో టింటో.. గురువారం భారత్‌కు చెందిన ఏఎంజీ మెటల్స్ అండ్ మెటీరియల్స్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. మన దేశంలో లోకార్బన్ అల్యూమినియం ప్రాజెక్టు ఏర్పాటు కోసం ఈ ఎంవోయూ జరిగినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఏఎంజీ మెటల్స్ అండ్ మెటీరియల్స్ సంస్థను రెండు సంస్థలు ప్రమోట్ చేస్తున్నాయి. గ్రీన్‌కో, ఏఎం గ్రీన్ కలిసి దీనిని ఏర్పాటు చేశాయి.

# గ్రూప్-1 నోటిఫికేషన్‌ను రద్దు చేసి, తిరిగి పరీక్షలను నిర్వహించాలి

తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్–1 పరీక్షల నిర్వహణపై అభ్యర్థుల్లో నెలకొన్న ఆందోళనలకు తోడుగా, ఎమ్మెల్సీ కల్వకుంటల కవిత కూడా ప్రభుత్వ తీరును గట్టిగా ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆమె రాసిన బహిరంగ లేఖ ఇప్పుడు చర్చకు కేంద్రంగా మారింది. ఈ లేఖలో గ్రూప్–1 నోటిఫికేషన్‌ను రద్దు చేసి, పరీక్షలను తిరిగి నిర్వహించాలని ఆమె స్పష్టంగా డిమాండ్ చేశారు.కవిత లేఖలో పేర్కొన్న ప్రకారం, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వేలాది మంది నిరుద్యోగుల భవిష్యత్తు గందరగోళంలో పడిపోయిందని విమర్శించారు. ఉద్యోగ నియామకాల విషయంలో పారదర్శకత, న్యాయమైన విధానం పాటించబడలేదని పేర్కొన్నారు. యువత ఆశలతో చూస్తున్న సమయాల్లో, ప్రభుత్వం వారి జీవితాలతో చెలగాటమాడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్షకు ఒక హాల్‌టికెట్ నెంబర్, మెయిన్స్‌కు వేరే హాల్‌టికెట్ ఇవ్వడం వల్ల అభ్యర్థుల్లో గందరగోళం నెలకొని, అనేక అనుమానాలు వచ్చాయని ఆమె పేర్కొన్నారు. మెయిన్స్‌కు హాజరైన అభ్యర్థుల సంఖ్య మొదట 21,075 అని ప్రకటించి, ఫలితాల్లో అదే సంఖ్య 21,085కు పెరగడం, వాటిలో అదనంగా చేరిన పదిమందిపై క్లారిటీ లేకపోవడం వంటివి అభ్యర్థుల్లో సందేహాలకు దారితీశాయని అన్నారు.

అదే విధంగా, మొదట నిపుణులతో జవాబు పత్రాల మూల్యాంకనం చేస్తామని చెప్పిన టీజీపీఎస్సీ, తరువాత రిటైర్డ్ ప్రొఫెసర్లను నియమించడాన్ని కూడా కవిత తప్పుపట్టారు. రెండు పరీక్ష కేంద్రాల్లో కోచింగ్ సెంటర్లకు చెందిన 71 మంది ఎంపిక కావడం వెనుక ఏమైనా అన్యాయ ప్రయోగాలు జరిగాయా? అనే అనుమానాలు అభ్యర్థుల్లో తలెత్తుతున్నాయని లేఖలో పేర్కొన్నారు.

ఈ అంశాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని హైకోర్టు కూడా జోక్యం చేసుకుని నియామక ప్రక్రియపై తాత్కాలికంగా బ్రేకులు వేసింది. దీనిపై స్పందించిన కవిత, “నీళ్లు %-% నిధులు %-% నియామకాలు” అనే నినాదంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో, ఈ విధంగా ఉద్యోగ నియామకాలను చిక్కుల్లో పడేయడం దురదృష్టకరమని అభిప్రాయపడారు. అభ్యర్థుల్లో నెలకొన్న అనుమానాలు, ఆందోళనల నేపథ్యంలో గ్రూప్–1 నోటిఫికేషన్‌ను పూర్తిగా రద్దు చేసి, పూర్తిగా పారదర్శకంగా కొత్త నోటిఫికేషన్ జారీ చేసి పరీక్షలను తిరిగి నిర్వహించాలన్నది ఆమె ప్రధాన డిమాండ్. అభ్యర్థుల మనోభావాలను ప్రభుత్వం గౌరవించి, న్యాయంగా స్పందించాలని కోరారు.

# రజాకార్ల గురించి ఇంకెన్నాళ్లు మాట్లాడతారు?: మహేశ్‌కుమార్ గౌడ్

భాజపా నేతలు ఇంకెన్నాళ్లు రజాకార్ల గురించి మాట్లాడతారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ మండిపడ్డారు. వాళ్లు మతం గురించి తప్ప.. అభివృద్ధి గురించి ఎప్పుడైనా మాట్లాడారా? అని ప్రశ్నించారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ భాజపా తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

“భాజపా పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యం ఇస్తున్నారా? కులం, మతం పేరుతో రాజకీయాలు తప్ప.. భాజపాకి అభివృద్ధి పట్టదు. మతం పేరుతో చేసే రాజకీయాలకు కాలం చెల్లింది. మూసీ పునరుజ్జీవం విషయంలో భాజపాకి స్పష్టత లేదు. భాజపా నేతలకు రాష్ట్రానికి కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలనే సోయి లేదు. మెట్రో విస్తీర్ణంలో హైదరాబాద్ రెండో స్థానం నుంచి తొమ్మిదో స్థానానికి పడిపోయింది. మెట్రో రెండో దశకు కేంద్రం అనుమతి, నిధులు తీసుకురావాలనే ఆలోచన లేదు”అని మహేశ్‌గౌడ్ విమర్శించారు.

# ఏపీకి మరో భారీ ప్రాజెక్టు..! ఏకంగా రూ.60 వేలకోట్లు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో భారీ ప్రాజెక్టు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే గ్రీన్ ఎనర్జీ రంగంలో ఏపీకి కొన్ని కీలక పెట్టుబడులు వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో భారీ ప్రాజెక్టు కూడా ఏపీకి వస్తుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మైనింగ్ సంస్థ అయిన రియో టింటో.. గురువారం భారత్‌కు చెందిన ఏఎంజీ మెటల్స్ అండ్ మెటీరియల్స్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. మన దేశంలో లోకార్బన్ అల్యూమినియం ప్రాజెక్టు ఏర్పాటు కోసం ఈ ఎంవోయూ జరిగినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఏఎంజీ మెటల్స్ అండ్ మెటీరియల్స్ సంస్థను రెండు సంస్థలు ప్రమోట్ చేస్తున్నాయి. గ్రీన్‌కో, ఏఎం గ్రీన్ కలిసి దీనిని ఏర్పాటు చేశాయి.

మరోవైపు అల్యూమినియం ప్లాంట్ ఏర్పాటు ద్వారా పదేళ్ల తర్వాత రియో టింటో భారతదేశంలోకి మళ్లీ అడుగుపెట్టనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రతిపాదిత అల్యూమినియం ప్లాంట్ ద్వారా ఏడాదికి ఒక మిలియన్ టన్నుల ప్రైమరీ అల్యూమినియం, 2 మిలియన్ టన్నుల అల్యూమినా ఉత్పత్తి చేయాలని భావిస్తున్నారు. ఈ రెండూ గాలి, సౌర శక్తి వంటి పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా శక్తిని పొందుతాయి. ఈ ప్రాజెక్టు తొలి దశలో 5 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యం ఉన్న ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నారు. అయితే ఆంధ్రప్రదేశ్‌లోని ఓ పోర్టు సమీపంలోని ప్రాంతంపైనా ఫోకస్ పెట్టినట్లుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ ప్రాజెక్టు కోసం 42 వేల నుంచి 58 వేల కోట్ల వరకూ పెట్టుబడి పెట్టొచ్చని వార్తలు వస్తున్నాయి. ఏపీలో స్పోర్ట్స్ సిటీ, 2 వేల ఎకరాల్లో..

మరోవైపు అల్యూమినియానికి అంతర్జాతీయంగా డిమాండ్ ఉంది. తేలికగా ఉండటం, రీసైక్లింగ్ చేయడానికి అనువుగా ఉండటంతో ప్రపంచవ్యాప్తంగా మార్కెట్ ఉంది. ముఖ్యంగా ఆటో, నిర్మాణ రంగంలో అల్యూమినియానికి ఎక్కువ డిమాండ్ ఉంది. మరోవైపు అల్యూమినియం ఉత్పత్తిలో మనదేశం రెండో స్థానంలో ఉంది. ఇక ఏపీకి సంబంధించి గ్రీన్ హైడ్రోజన్ రంగంలో కీలక ప్రాజెక్టులు వస్తున్నాయి. అనకాపల్లి జిల్లాలో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన కూడా చేసిన సంగతి తెలిసిందే. అలాగే బీపీసీఎల్ రిఫైనరీ ప్రాజెక్టు, ఆర్సెలార్ – మిట్టల్ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రానున్నాయి.

## పేదల ప్రభుత్వం ఇది.. వారి సంక్షేమమే లక్ష్యం

ములుగు జిల్లా వెంకటాపూర్‌లో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని కళ్లముందుంచుకుని పనిచేస్తుందని స్పష్టం చేశారు. పేదలకు నిత్యం తోడుగా నిలబడే సంకల్పంతోనే ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తోందని ఆమె తెలిపారు. పేదింటి బిడ్డలకు సన్నబియ్యం అందిస్తే.. ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు అసహనంతో రెచ్చిపోతున్నారని ఆమె మండిపడ్డారు. పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను చూసి వారు ఓర్చలేకపోతున్నారని మంత్రి సీతక్క ధ్వజమెత్తారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలపై అన్యాయం చేసిందని, ముఖ్యంగా భూ వ్యవహారాల్లో పేదలపై వివక్ష చూపిందని ఆమె ఆరోపించారు.

భూములపై జరిగే అక్రమాలను అరికట్టేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని, గతంలో ‘ధరణి’ పేరిట ప్రజలను మోసం చేశారని ఆమె వ్యాఖ్యానించారు. మేము తెచ్చిన కొత్త చట్టం ద్వారా భూములు అర్హులైన వారికే చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, ఇది ఒక మంచి లక్ష్యంతో రూపొందించిన చట్టం అని సీతక్క వివరించారు. ఇల్లు లేని వారికి గృహ నిర్మాణం కల్పించాలన్నదే ప్రభుత్వం ముందున్న ముఖ్యమైన లక్ష్యమని, ప్రతి పేద కుటుంబం కుండపోత వర్షాల్లోనూ సురక్షితంగా ఉండేలా ఒక గుడిసె అయినా ఉండాలని అనుకుంటున్నామని మంత్రి సీతక్క తెలిపారు.

గత ప్రభుత్వంలో వీఆర్వోలను తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారని, చివరికి వారినే నిందించారని మంత్రి ఆరోపించారు. “ఇప్పుడు కొత్త చట్టం అమలులో అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి” అని ఆమె సూచించారు.

# సైబర్ క్రైం పోలీసులకు బీఆర్ఎస్ వాళ్లే కనిపిస్తున్నారు..! : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

సైబర్ క్రైం పోలీసులపై బీఆర్ఎస్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. అధికార పార్టీకి పోలీసులు వత్తాసు పలుకుతూ.. ప్రతిపక్ష పార్టీపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.

డీజీపీ గారు.. సైబర్ నేరాలకు పాల్పడుతున్న నేరగాళ్లను పట్టుకోవడానికి అహోరాత్రులు సైబర్ పెట్రోలింగ్ చేస్తున్న మన సైబర్ క్రైం పోలీసులకు.. ఎందుకో ఎప్పుడూ బీఆర్ఎస్ పార్టీ వాళ్లే కనిపిస్తున్నారు! ఈ రోజు ఎక్స్ వేదికగా మీకు అఫీషియల్‌గానే.. తెలంగాణ గళం మార్ఫింగ్ చేసి.. ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్టు చేసిన ఫొటోలను పంపిస్తున్నా.. ఇది ముమ్మాటికీ తెలంగాణ కాంగ్రెస్ కుట్ర అని నా అనుమానం అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు.

ఈ దుశ్చర్య వల్ల రాష్ట్ర వ్యాప్తంగా హింస చెలరేగే ప్రమాదం ఉంది. ఇది 196, 197, 351, 352, 353 బీఎన్ఎస్ కింద నేరం.

లీగల్ ఒపీనియన్ అని తాత్సారం చేయకుండా సుమోటోగా కేసు నమోదు చేసి నిందితులను పట్టుకుని మాకిచ్చినట్లుగానే వాళ్లకు కూడా Orwellian and Draconian నోటీసులు ఇస్తారని ఆశిస్తున్నాను. దీనికి సంబంధించిన లింకులు కూడా పంపుతున్నానని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

## డూప్లికేట్ గాంధీ కుటుంబానికి చట్టాలు వర్తించవా..?

కేంద్ర మంత్రి బండి సంజయ్ మరోసారి డూప్లికేట్ గాంధీ కుటుంబంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ లను లక్ష్యంగా చేసుకొని ఆయన విమర్శల వర్షం కురిపించారు. “భారతదేశ రాజ్యాంగానికి అతీతులా? చట్టాలు వీరికి ఎందుకు వర్తించకూడదు?” అని సంబరపడ్డారు. నేషనల్ హెరాల్డ్ ఆస్తులను దోచుకునేందుకు యంగ్ ఇండియా సంస్థ పేరుతో 50 వేల కోట్ల రూపాయల ఆస్తులను స్వాధీనం చేసుకోవాలన్న కుట్రలో ఈ కుటుంబం మునిగిపోయిందని ఆరోపించారు. ఇదంతా యూపీఏ హయాంలోనే బయటపడిందని, నిందితులు అరెస్ట్ కాకుండా బెయిల్ తెచ్చుకున్నారని చెప్పారు. “ఇందులో మోదీ, బీజేపీ పాత్ర ఎక్కడ ఉంది?” అని ఆయన ప్రశ్నించారు.

నేషనల్ హెరాల్డ్ ఆస్తుల్లో మీకు వాటా ఉందని నమ్మితే, ధర్నా చేయాల్సింది టెన్ జనపథ్ (సోనియా ఇంటి ముందు) అని కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తప్పు చేస్తే ఎవరు అయినా జైలుకెళ్లాల్సిందేనని స్పష్టం చేశారు. తెలంగాణలో వక్ఫ్ ఆస్తులపై జరుగుతున్న రాజకీయాల పట్ల బండి సంజయ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఒవైసీ కుటుంబం వక్ఫ్ ఆస్తులను ఆక్రమించుకొని లబ్ధి పొందుతుండగా, పేద ముస్లింలకు ఏ ప్రయోజనం లేదని విమర్శించారు. ఆలయాలు, గురుద్వారా, క్రైస్తవ మత్స్యకారుల భూములపై కూడా వక్ఫ్ పేరు చెప్పి దొంగపడి పెట్టారని ఆరోపించారు.

రేవంత్ రెడ్డి పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా మజ్లిస్ చేస్తున్న ఆందోళనకు రేవంత్ ఆర్థికంగా సహకరిస్తున్నారంటూ సంచలన ఆరోపణ చేశారు. ఈ పరిణామాలను అడ్డుకోకపోతే తలెత్తే సమస్యలకు ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఒవైసీ నిర్వహించబోయే సభ కాంగ్రెస్ స్పాన్సర్డ్ ప్రోగ్రామేనని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ ఎంఐఎంకు దూరంగా ఉండాలని చెబుతుండగా, వాస్తవంలో కాంగ్రెస్–ఎంఐఎం మధ్య గాఢమైన సహకారం ఉందని అన్నారు. లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎంకు వ్యతిరేకంగా ఓటేసి కాంగ్రెస్ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్పొరేటర్లు తమ అంతరాత్మను నమ్ముకొని ఓటేయాలని సూచించారు. ఓటింగ్‌కు దూరంగా ఉంటే, హైదరాబాద్ ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు.

## విచారణ చేస్తరా? లేదా కుమ్మక్కయినట్లేనా ?

కంచ గచ్చిబౌలి భూముల అమ్మకం ముసుగులో రేవంత్ సర్కారు సాగిస్తున్న ఆర్థిక అక్రమాలపై విచారణకు ఆదేశించాలని ప్రధాని మోదీని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. పర్యావరణ పరిరక్షణపై ప్రధానిగా తన బాధ్యతలపై చిత్తశుద్ధి ఉంటే మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపాలని శుక్రవారం ఎక్స్ వేదికగా కోరారు. వెంటనే హెచ్‌సీయూ భూముల్లో విధ్వంసాన్ని ఆపివేయించి కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు కాలేదనే విషయాన్ని నిరూపించుకోవాలని సూ చించారు. వందల ఎకరాల అమ్మకం పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం పర్యావరణ విధ్వసంతో పాటు రూ.10 వేల కోట్ల ఆర్థిక మోసానికి తెరలేపిందని విమర్శించారు. ఆధారాలతో సీవీసీ, సీబీఐ, సీఎఫ్ఐవో, ఆర్‌బీఐకి ఫిర్యాదు చేశామని వెల్లడించారు. సుప్రీంకోర్టు పంపిన సాధికార కమిటీ సైతం రేవంత్ ప్రభుత్వ అక్రమాలను నిర్ధారించిందని పేర్కొన్నారు. స్వతంత్ర సంస్థలతో విచారణ చేయించాలని సూచించిన విషయాన్ని గుర్తుచేశారు. నగరాలు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా మారిందని, ఇలాంటి పరిస్థితుల్లో నిస్సిగ్గుగా, అక్రమంగా వ్యవస్థలను మోసం చేస్తూ పర్యావరణ, ఆర్థిక విధ్వంసం సాగిస్తున్న రేవంత్‌రెడ్డి లాంటి నాయకులను ప్రజల ఎదుట నిలబెట్టాల్సిన అవసరమున్నదని అభిప్రాయపడ్డారు.

కేసీఆర్ పాలనలో తెలంగాణ సంస్కృతి పునరుద్ధరణ

ఒక ప్రాంతం ఆత్మ.. చరిత్ర, సంస్కృతి, వారసత్వంలో ప్రతిబింబిస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. దీన్ని గుర్తించే కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ వారసత్వ సంస్కృతి పరిరక్షణకు నడుం బిగించిందని గుర్తుచేశారు. ఏప్రిల్ 18న వరల్డ్ హెరిటేజ్ డేను పురస్కరించుకొని ఎక్స్‌లో ట్వీట్ చేశారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో మన రాష్ట్ర చారిత్రక చిహ్నాలు, వారసత్వ సంపదను పునరుద్ధరించి తెలంగాణ సాంస్కృతిక గౌరవాన్ని కాపాడినట్టు వెల్లడించారు.

‘నేషనల్ హెరాల్డ్’పై రేవంత్ మౌనమేల?

నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీపై ఈడీ చార్జిషీట్ దాఖలు చేసిన అంశంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మౌనం వెనుక మర్మమేంటి? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆ పార్టీ రాష్ట్ర నాయకులు రోడ్డెక్కి ఆందోళనలకు దిగుతున్నా సీఎం స్పందించకపోవడంలో ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. దీని వెనుక ఆయనకు వేరే ఆలోచనలేమైనా ఉన్నాయా? అని అనుమానం వ్యక్తంచేశారు.

# నంబర్ 2 అనేది మిథ్య..

వైసీపీలో నేను నంబర్ 2 అనేది మిథ్య.. దయచేసి పార్టీలో నంబర్ 2గా ఉన్న వ్యక్తి వైఎస్ జగన్‌ను మోసం చేసి వెళ్లిపోయారని రాయకండి అని విజ్ఞప్తి చేశారు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి.. లిక్కర్ స్కాం కేసులో సిట్ విచారణ తర్వాత మీడియాతో మాట్లాడిన ఆయన.. సిట్ అడిగిన ప్రశ్నలు.. తాను చెప్పిన సమాధానాలు వెల్లడించారు.. ఇక, ప్రాంతీయ పార్టీలో ఎవ్వరూ నంబర్ 2 వుండరు.. ఒక్కటి నుండి 100 తరువాత మాత్రమే 101 వుంటుంది అని వ్యాఖ్యానించారు.. పార్టీ కోసం ఏం చేసినా.. జగన్, నేను, ప్రశాంత్ కిషోర్ కలిసి చేశాం.. కానీ, వైసీపీ అధికారంలోకి వచ్చాక 6 నెలల్లోనే నంబర్ 2 అనేది మిథ్య అని గమనించాను.. ఆ ఆరు నెలల్లోనే నా స్థానం నంబర్ 2 నుంచి 2 వేలకు పడిపోయిందన్నారు..

సాయిరెడ్డి ఏ నాటికైనా వెన్నుపోటు పోడుస్తాడు.. అని కోటరీ నన్ను 2 నుండి 2 వేల స్థానానికి పంపించిందన్నారు విజయసాయిరెడ్డి.. ఈ కోటరీ వేధింపులు తాళలేక.. నా నాయకుడు మనసులో లేను అని తెలుసుకొని బయటకు వచ్చాను అన్నారు.. ఇక, జగన్‌కు చెందిన ఛానల్‌లో ఒకతను చెప్పాడు.. ఆ ముసలివాడు వ్యవసాయం అన్నాడు.. రాజకీయం ఎందుకు అని ప్రశ్నించారు.. కొంత మంది నన్ను తిరిగి రాజ్యసభ ఇస్తున్నారు అని ఊహిస్తున్నారు.. బీజేపీ అధ్యక్షుడు, ఇతర రాష్ట్రాలకు పరిశీలకుడు అని ప్రచారం చేయిస్తున్నారు.. నేను రాజకీయాల్లో రీ ఎంట్రీ కావాలంటే మీ పర్మిషన్ అవసరం లేదు.. నా వరకు నేను చిత్తశుద్ధితో ఏదైనా వుంటే చెప్పుతాను అని స్పష్టం చేశారు.. లిక్కర్ అమ్మకాల్లో స్కాం జరిగిందా లేదా అనేది రాజ్ కసిరెడ్డిని అడగాలని సూచించారు.. రాజ్ కసిరెడ్డి కో బ్రదర్ అవినాష్ రెడ్డి, చాణక్య అలియాస్ ప్రకాష్, కిరణ్ , నూనీట్, సైఫ్ అనే వాళ్లు ఈ నెట్వర్క్ లో వున్నారు అని సిట్‌కు చెప్పాను అన్నారు.. ఇక, నాకు ఛానల్ స్టార్ట్ చేయాలనుకున్నా.. అయితే భగవంతుడు డబ్బులిస్తే చేస్తా.. ప్రజలు పొలిటికల్ రీ ఎంట్రీ కోరుకుంటే వస్తా అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు విజయసాయిరెడ్డి..

# వ్యవసాయాన్ని పండగలా మార్చింది కాంగ్రెస్సే: మంత్రి దామోదర

వ్యవసాయం అంటే దండగ కాదు పండగలా మార్చింది కాంగ్రెసేనని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శుక్రవారం రాయికోడ్ ఆత్మ కమిటీ చైర్మన్ నలచేరు కచూర్ రావు, 23 మంది సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి దామోదర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. వ్యవసాయాన్ని పండగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు.

రాయికోడ్ ప్రాంతంలో లిఫ్టు ఏర్పాటుకు కృషి చేస్తున్నమని తెలిపారు. ఆందోల్ నియోజకవర్గంలో విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. వ్యవసాయంలో సాంకేతిక పద్ధతులను అనుసరించాలని రైతులకు సూచించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి ఆత్మ కమిటీలు పనిచేస్తాయని పేర్కొన్నారు. నూతన వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తున్న ప్రదేశాలను రైతులు సందర్శించి.. ఆ పద్ధతులు ఇక్కడ అమలు చేయాలని సూచించారు.

# రోహిత్ వేముల చట్టాన్ని రూపొందించండి.. కర్నాటక సీఎంను కోరిన రాహుల్ గాంధీ

విద్యా వ్యవస్థలో కుల వివక్షను నిర్మూలించేందుకు రోహిత్ వేముల చట్టాన్ని రూపొందించాలని కర్నాటక సీఎం సిద్ధరామయ్యను కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కోరారు. ఈ నేపథ్యంలో ఆయన ఓ లేఖ రాశారు. కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం ఆ చట్టాన్ని రూపొందించాలని కోరారు. తన జీవిత కాలంలో బీఆర్ అంబేద్కర్ కూడా కుల వివక్ష ఎదుర్కొన్నారని తన లేఖలో రాహుల్ హైలెట్ చేశారు. అంబేద్కర్ ఎదుర్కొన్న వివక్షను రాహుల్ తన లేఖలో ప్రస్తావించారు. తమ వద్ద ఆహారం ఉన్నా.. అంటరానివాళ్ల కావడంతో నీళ్లు ఎవరూ ఇవ్వలేదని, దీంతో తిండి తినలేకపోయినట్లు అంబేద్కర్ స్టోరీని రాహుల్ గుర్తు చేశారు.

తన అభ్యర్థనను కర్నాటక సీఎం సిద్ధరామయ్య అంగీకరిస్తారని, అంబేద్కర్ ఎదుర్కొన్న సిగ్గు చేటు అని, దేశంలో మరో విద్యార్థి అలాంటి బాధకు గురికావొద్దు అని రాహుల్ తన లేఖలో పేర్కొన్నారు. దళిత, ఆదివాసీ, ఓబీసీ వర్గాలకు చెందిన లక్షలాది మంది విద్యా వ్యవస్థలో ఇప్పటికీ వివక్ష ఎదుర్కొడం సిగ్గుచేటు అని రాహుల్ తెలిపారు.

రోహిత్ వేముల, పాయల్ తద్వి, దర్శన సోలాంకి లాంటి వారు హత్యకు గురయ్యారని, దీన్ని ఆమోదించలేమని, దీనికి ముగింపు పలకాలని, అంబేద్కర్ లాంటి పరిస్థితిని ఎవరూ ఎదుర్కోకుండా ఉండేందుకు రోహిత్ వేముల చట్టాన్ని రూపొందించాలని కర్నాటక ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు రాహుల్ తెలిపారు. ఏప్రిల్ 16వ తేదీన ఆ లేఖ రాశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చదువుతున్న రోహిత్ వేముల 2016లో కుల వివక్ష తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే

# తెలంగాణకు భారీ గేమ్ ఛేంజర్ డీల్..

జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం రాష్ట్రానికి భారీ పెట్టుబడులను సాధించడంలో దూసుకెళ్తోంది. మొదటిరోజున ప్రముఖ వ్యాపార సంస్థ మరుబెనీ సంస్థ దాదాపు రూ. 1,000 కోట్ల పెట్టుబడితో ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఇక రెండో రోజు టాప్ గేర్‌లో దూసుకెళ్లిపోతోంది. ఇందులో భాగంగా.. తోషిబా కార్పొరేషన్ యొక్క అనుబంధ సంస్థ ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా (టీటీడీఐ) రూ. 562 కోట్లతో తయారీ కంపెనీ పెట్టేందుకు ఒప్పందం కుదుర్చుకుంది.

ఇక.. వీటితో పాటు.. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఐటీ సేవల రంగంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఎన్‌టీటీ డేటా , అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫస్ట్ క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ నెయిసా నెట్‌వర్క్స్ సంయుక్తంగా హైదరాబాద్‌లో అత్యాధునిక ఏఐ డేటా సెంటర్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చాయి. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వంతో కలిసి ఏకంగా.. రూ. 10,500 కోట్ల భారీ పెట్టుబడితో ఈ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు త్రైపాక్షిక అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకున్నాయి.

ఈ కీలకమైన పెట్టుబడుల ఒప్పందం టోక్యోలో జరిగిన ఒక ఉన్నత స్థాయి సమావేశంలో కుదిరింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఎన్‌టీటీ డేటా బోర్డు సభ్యుడు కెన్ కట్సుయామా, డైరెక్టర్ తడావోకి నిషిమురా, ఎన్టీటీ గ్లోబల్ డేటా సెంటర్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అలోక్ బజ్‌పాయ్, నెయిసా సీఈవో మరియు ఎన్టీటీ గ్లోబల్ డేటా ఛైర్మన్ శరద్ సంఘీ ఈ చారిత్రాత్మక ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఈ భారీ పెట్టుబడుల ఒప్పందంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నమ్మకమైన, నిరంతరాయమైన విద్యుత్ సరఫరాతో పాటు సింగిల్ విండో ద్వారా అనుమతులను అందిస్తోందని తెలిపారు. అంతేకాకుండా, రాష్ట్రంలో ప్రతిభావంతులైన నిపుణులు పెద్ద సంఖ్యలో అందుబాటులో ఉండటంతో ఏఐ సంబంధిత డిజిటల్ సేవల రంగంలో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఇదివరకే ఏడబ్ల్యూఎస్ , ఎస్‌టీ , టిల్‌మన్ హోల్డింగ్స్ , సీటీఆర్‌ఎల్ఎస్ వంటి పెద్ద కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టుల వరుసలో ఎన్‌టీటీ డేటా భారీ పెట్టుబడుల ఒప్పందంతో దేశంలోనే ప్రముఖ డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ స్థానం మరింత బలపడుతుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# తెలంగాణలో మజ్లిస్ జండా ఎగురేయాలని అనుకుంటుంది.. కేంద్రమంత్రి హాట్ కామెంట్స్

తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నేడు జరిగిన బీజేపీ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రజాకార్లు, మజ్లిస్ పార్టీ ఎలాంటి దుర్మార్గాలు చేశారో అందరికీ తెలుసునని, అలాంటి దుర్మార్గాలు చేసి ప్రజల రక్తం తాగిన మజ్లిస్ పార్టీ కి కాంగ్రెస్, బీఆర్ఎస్ లు జి హుజూర్ అంటూ సలాం కొడుతున్నాయని అన్నారు. ఈ సంగతి ఎమ్మెల్సీ ఎన్నికల్లో చాలా స్పష్టంగా కనిపించిందని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎందుకు పోటీ చేయడం లేదో ప్రజలకు చెప్పాలని ఆయన అన్నారు. మజ్లిస్ పార్టీ మో చేతి నీళ్ళు తాగుతూ బీజేపీనీ విమర్శించే నైతిక హక్కు రాహుల్ గాంధీ, కెసిఆర్ కు ఉందా? అంటూ ప్రశ్నించారు.

ఈ సందర్భంగా ఆయన మజ్లిస్ పార్టీపై ఆయన మండిపడ్డారు. మత రాజకీయాలు చేస్తున్నవారిపై విమర్శలు గుప్పిస్తూ, మమ్మల్ని మతోన్మాదులు అంటున్నారు కానీ.. మేము రజాకార్ల వారసులపై పోరాటం చేస్తున్నామని స్పష్టం చేశారు. మజ్లిస్ పార్టీ ఇప్పుడేం ఓల్డ్ సిటీకి మాత్రమే పరిమితం కాలేదని, తెలంగాణ వ్యాప్తంగా విస్తరిస్తూ కుట్రలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు. అలాగే, మజ్లిస్ పార్టీకి ఏజెంట్లుగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయన్నారు. ఈ మూడు పార్టీలు బీజేపీ విషయంలో ఒకే విధంగా ఉంటున్నాయి. ఇవన్నీ ఒకే తానే ముక్కలు అని విమర్శించారు. మజ్లిస్ పార్టీ లక్ష్యం రేపు తెలంగాణలో జండా ఎగురేయాలని ఉందని, దీనికి కాంగ్రెస్, బీఆర్ఎస్ సహకరిస్తున్నాయని ఆయన ఆరోపించారు.

హిందువులు ఏమైనా పర్వాలేదు కానీ బీజేపీ అధికారంలోకి రాకూడదనేది ఈ పార్టీల దృష్టికోణం అని, బీజేపీని అణచివేయడానికి కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. నిజాం పాలనలో రజాకార్లు చేసిన దౌర్జన్యాలను గుర్తు చేస్తూ, అలాంటి పరిస్థితులు మళ్లీ వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బీజేపీని ఓడించాలనే కుట్ర జరుగుతోందని, జాతీయ భావజాలాన్ని తొక్కి పెట్టాలని, బీజేపీని అణచివేయాలని చూస్తున్నాయి ఈ మూడు పార్టీలు అంటూ ఫైర్ అయ్యారు. కానీ, ప్రజలు ఈ కుట్రలను తిప్పికొడతారని ధీమా వ్యక్తం చేశారు.

# నేషనల్ హెరాల్డ్ కేసు పక్కా రాజకీయ కక్ష సాధింపు

## అజయ్ రెడ్డి యార

మొగుళ్ళపల్లి,18 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): దేశ ప్రజా గొంతుక రాహుల్ గాంధీ గారు. నేషనల్ హెరాల్డ్ కేసులో శ్రీమతి సోనియా గాంధీ గారిని, రాహుల్ గాంధీ గారి పేర్లను చేర్చిన కారణంగా భూపాలపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు అజయ్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఇలాంటి కేసులు పెట్టడం అప్రజాస్వామికం అంటూ మోడీ ప్రభుత్వం వ్యవస్థలను నాశనం చేస్తుంది అన్నారు. స్వయం ప్రతిపత్తి గల సంస్థలను తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటూ.. ఆ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుంది. నేషనల్ హెరాల్డ్ కేసులో శ్రీమతి సోనియా గాంధీ గారిని, రాహుల్ గాంధీ గారి పేర్లను చేర్చడం బీజేపీ రాజకీయ స్వార్థమేనని స్పష్టమవుతుంది. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచే మోడీ ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉన్నది అన్నారు.



ఈడీ, సీబీఐ లాంటి సంస్థల ద్వారా కేసుల నమోదుతో ప్రతిపక్ష పార్టీ నేతలను బెదిరిస్తూ గొంతు నొక్కాలని చూస్తుందన్నారు . ఇది ఎల్లకాలం నడవదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి నాయకులను కేసుల పేరుతో బెదిరించాలనుకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ సైనికులుగా మనందరం మోడీ ప్రభుత్వ చర్యలపై పోరాటం చేయాలి అని జిల్లాలోని యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు.

# నిరుపేద విద్యార్థి ఎంబీబీఎస్ సీటు సాధించింది కొడపాక అనిజ్ఞాదేవి



పరకాల,18 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): హనుమకొండ జిల్లా నడి కూడా మండలం నర్సక్క పల్లె గ్రామంలో ఒక సాధారణ ఆటో డ్రైవర్ కోడెపాక సారయ్య గారి కుమార్తె అనుజ్ఞ దేవి ఎంబీబీఎస్ పాస్ అయింది నిరుపేద కుటుంబంలో జన్మించిన కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపిన కోడెపాక భాస్కర్ తెలంగాణ మాదిగ జర్నలిస్టుల పురం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

# చల్లా పరామర్శ..



పరకాల,18 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): పరకాల నియోజకవర్గంలోని నడికూడ మండల కేంద్రంలో ఇటీవలే మృతి చెందిన వాంకే రాజేశ్వరరావు మరియు దుప్పటి శ్రీదేవి కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వారి మృతి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికుల సేవలు వెలకట్టలేనివి- శ్రీనివాసరావు

కూకట్ పల్లి,18 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): జిహెచ్ఎంసి పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంతోపాటు నగరానికి అవార్డులు తీసుకురావడంలో వారి పాత్ర కీలకమని సత్ సేవ సంస్కృతి ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీనివాసరావు పేర్కొన్నారు. సత్ సేవ సంస్కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివేకానంద డివిజన్లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు ఆయన వాటర్ బాటిల్స్ ను ఆయన శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజం నిద్రలేవకముందే నగరంలో ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికులు శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్య పారిశుద్ధ పరిరక్షణలో నిత్యం సేవలు అందిస్తున్నారని వారు అభినందనీయులన్నారు. పారిశుద్ధ కార్మికులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. పారిశుద్ధ నిర్వహణ పరిశుభ్రతలో కార్మికుల పనితీరు గొప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్ సేవ సంస్కృతి ఫౌండేషన్ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, కార్యదర్శి రామ్మోహన్ రావు, సలహాదారులు మహేష్ గౌడ్, సభ్యులు సాయి, సుహాస్, నరేష్, జర్నలిస్టులు నాగరాజు యాదవ్, ఎల్లకొండ జయకుమార్ గుప్తా, హరి, తదితరులు పాల్గొన్నారు.



# ఏప్ సెట్ 2025 పరీక్షకు హాల్ హాల్ టికెట్స్ కు సంబంధించిన డేట్స్ విడుదల

కూకట్ పల్లి,18 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): తెలంగాణలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్‌సెట్-2025 పరీక్ష కు హాల్ టికెట్స్ సంబంధించి తేదీలను ప్రకటించారు అధికారులు.ఈ సారి మొట్టమొదటిసారిగా హాల్ టిక్కెట్ పైన క్యూ ఆర్ కోడ్ తో పరీక్ష కేంద్రానికి సంబంధించిన వివరాలు తో పాటు నేరుగా అక్కడికి వెళ్లి వీలుగా అభివృద్ధి చేసాము అని అన్నారు. అగ్రికల్చర్ మరియు ఫార్మసీ విభాగానికి సంబంధించి ఈ నెల 19వ తేదీ నుండి హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తెలిపారు. ఏప్రిల్ 29వ తేదీ నుండి 30వ తేదీ వరకు పరీక్షను నిర్వహిస్తున్నామని అన్నారు.

ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 22 వ తేదీ నుండి హాల్ టికెట్స్ అందుబాటులో ఉండనున్నాయి అని మే 2వ తేదీ నుండి 4వ తేదీ వరకు పరీక్ష జరగనున్నాయి. రెండు విభాగాలకు సంబంధించి ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు అదేవిధంగా మధ్యాహ్నం 3 గంటల నుండి 6 గంటల వరకు రెండు సెషన్స్ లో పరీక్ష నిర్వహిస్తాము అని అన్నారు. ఒక్క నిమిషం పరీక్ష సెంటర్ కి లేట్ వచ్చిన అనుమతి ఇవ్వం అని తేల్చిన చెప్పారు. పరీక్షల కోసం తెలంగాణ వ్యాప్తంగా 16 టెస్ట్ జోన్ ఏర్పాటు చేయడం తో పాటు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి రెండు లక్షల 19 వేల 420 దరఖాస్తు చేసుకున్నారు. అగ్రికల్చర్ మరియు ఫార్మసీకి సంబంధించి 86 వేల 101 మంది , రెండు విభాగానికి సంబంధించి 253 మంది విద్యార్థులు భరిస్తూ చేసుకున్నారు.




# పోగొట్టుకున్న మొబైల్ ను బాధితునికి అప్పగించిన ఎస్ఐ అశోక్



మొగుళ్లపల్లి18 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రం శివారులో గల ఆరెపల్లికి చెందిన గైకాడి నరేష్ శుక్రవారం తన మొబైల్ ను పోగొట్టుకొని మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన కానిస్టేబుల్ జ్యోతి సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్ ను కనుగొనడంతో.. ఎస్ఐ బి అశోక్ బాధితున్ని పోలీస్ స్టేషన్ కు పిలిపించి మొబైల్ ఫోన్ ను అప్పగించారు. వెంటనే స్పందించి మొబైల్ ఫోన్ ను కనుగొన్న కానిస్టేబుల్ జ్యోతిని ఈ సందర్భంగా ఎస్ఐ అభినందించారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు సన్మానం

హుజురాబాద్ క్రాంతిన్యూస్ ఏప్రిల్ 18: హుజురాబాద్ పట్టణంలోని స్థానిక టీ డబ్ల్యూ జేఎఫ్ కార్యాలయంలో హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఇటీవల ఎన్నికైన యతిపతి అరుణ్ కుమార్ ఎర్రోళ్ల రమేష్ ను ఘనంగా సన్మానించనైనది ఈ సందర్భంగా తెలంగాణ బీసీ సిటిజన్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు చందుపట్ల జనార్ధన్ సందేల వెంకన్న మాట్లాడుతూ బార్ అసోసియేషన్ బాధ్యులుగా బడుగు బలహీనవర్గాల బిడ్డలు ఎన్నికైనందుకు హర్షాన్ని వ్యక్తం చేశారు న్యాయవాదులుగా ప్రజల పక్షాన నిలబడి అన్యాయానికి గురవుతున్న అట్టడుగు వర్గాల ప్రజానీకం కొరకు వారు ఎప్పుడూ ముందుండాలని కోరినారు అదేవిధంగా ధర్మాన్ని నాలుగు పాదాల పైన నడిపించవలసిన గురుతరమైన అనిర్వచనీయమైన బాధ్యత న్యాయవాదుల పైన ఉంటుందని తెలియజేస్తూ నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు న్యాయం కోసం పాటుపడుతూ సమాజంలోని అన్ని వర్గాల నుండి ముఖ్యంగా అట్టడుగు వర్గాల ప్రజల నుండి ప్రశంసలు అందుకోవాలని ఆకాంక్షించినారు ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ఆలేటి రవీందర్, ఉప్పు శ్రీనివాస్, ఆకుల సదానందం, సొల్లు బాబు, తులసి లక్ష్మణమూర్తి, చల్లూరి రఘు చారి, వేముల కరుణాకర్, ఏనూరి అశోక్, గోస్కుల మధు, పసుల స్వామి, ములుగు రమేష్, పోగు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.




# నేల రాలిన పంటలు.. అడుగంటిన ఆశలు

-అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

-అసత్యపు ప్రచారాలు.. వినతి పత్రాలతో ప్రజలకు ఒరిగేదేమీ లేదు

-భూపాలపల్లి ఎమ్మెల్యేకు రైతులపై ఏమాత్రం ప్రేమ ఉన్న తెలంగాణలో ఫసల్ బీమా యోజన అమలయ్యేలా ముఖ్యమంత్రిని ఒప్పించండి

-నష్టపోయిన రైతుల పంట పొలాలను పరిశీలిస్తున్న చందుపట్ల కీర్తిరెడ్డి



మొగుళ్లపల్లి 18 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): రెక్కల కష్టాన్ని నమ్ముకొని పంటలు పండించిన రైతన్నకు అకాల వర్షాలు తీవ్ర నష్టాన్నే మిగిల్చాయని..చేతికొచ్చిన పంట కళ్ళముందే కొట్టుకుపోతుంటే ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో రైతులు కూరుకుపోతున్నారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి ఆవేదనను వ్యక్తం చేశారు. ఈనెల 15న రాత్రి ఈదురు గాలులతో కురిసిన వడగండ్ల వాన వల్ల నష్టపోయిన రైతుల పంటలను శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మోరే వేణుగోపాల్ రెడ్డి, నేతృత్వంలోని బిజెపి బృందంతో పర్యటించి పంటలను పర్యవేక్షించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈదురు గాలులతో కురిసిన వడగండ్ల వానకు వరి, మామిడి, మొక్కజొన్న అరటి, మిర్చి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. రైతులపై ఏమాత్రం ప్రేమ ఉన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వెంటనే స్పందించి అకాల వర్షాలతో నష్టపోయిన పంటలను సర్వే చేయించి..పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ:50 వేలు ఇప్పించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించాలని డిమాండ్ చేశారు. అసత్యపు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. అధికారంలో ఉండి వినతి పత్రాలు ఇస్తే ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. దేశవ్యాప్తంగా బీమా యోజన అమలవుతుంటే, తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. దీంతో అకాల వర్షాలకు..ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉన్న సాన్నిహిత్యంతో తెలంగాణలో ఫసల్ బీమా యోజనను అమలు చేసే విధంగా కృషిచేసి రైతులను ఆదుకోవాలే తప్ప..మీ చేతకానితనాన్ని కేంద్ర ప్రభుత్వంపై నెట్టడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అన్నమనేని భూమారావు, బలుగూరి రాజేశ్వర్ రావు, లోకులబోయిన తిరుపతి, మండల ఉపాధ్యక్షులు బలుగూరి కిషన్ రావు, రంగపురం మాజీ ఉప సర్పంచ్ వైనాల ప్రియాంక శివకుమార్, నాయకులు బలుగూరి తిరుపతిరావు, అరికాంతపు కృష్ణారెడ్డి, చిలుకమారి రాజేంద్రప్రసాద్, రంగపురం బూత్ అధ్యక్షులు తక్కలపల్లి విజేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శివాని డిగ్రీ కళాశాలలో వీడ్కోలు వేడుకలు...




హనుమకొండ 18 ఏప్రిల్ ( క్రాంతిన్యూస్ ): హనుమకొండ జిల్లా భీమారంలోని శివాని డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సర విద్యార్థులకు మొదటి మరియు ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఘనంగా వీడ్కోలు తెలిపారు. భీమారంలో డి ఎస్ ఆర్ గార్డెన్స్ లో ఈ వేడుకలు జరిగాయి.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శివాని కళాశాలల సెక్రటరీ మరియు కరెస్పాండెంట్ స్వామి గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నంత స్థాయికి ఎదగాలంటే ప్రణాళిక ప్రకారం కష్టపడి చదివి బంగారు భవిష్యత్తుకి బాటలు వేసుకోవాలన్నారు. డైరెక్టర్ డా: సురేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఉద్యోగాల కోసం కాకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు అలాగే కళాశాల డైరెక్టర్లు ,సురేందర్ రెడ్డి, చంద్రమోహన్, రాజ్ కుమార్, రమేష్, మురళీధర్, సంతోష్ రెడ్డి, డా: శివకుమార్ కళాశాల ప్రిన్సిపాల్ సంజీవ్ అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు మహా త్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే

### ప్రపంచానికి శాంతి సందేశాన్నిస్తూ జీసస్ చేసిన త్యాగానికి గుర్తుగా జరుపుకునేదే గుడ్ ఫ్రైడే

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గం రాయవరం మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న చర్చిలలో క్రైస్తవులు గుడ్ ఫ్రైడేను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి ఉపవాస దీక్షలో ఉన్నా భక్తులు భక్తి శ్రద్ధతో క్రీస్తును ప్రార్థించారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దీంతో మండలంలో వాడవాడలా ఉన్న చర్చిలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. రాయవరం మండలం కూర్మాపురం గ్రామంలో వందల సంవత్సరాల చరిత్ర కలిగి ప్రాచీన క్రైస్తవ దేవాలయం సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ లో గుడ్ ఫ్రైడే పండుగను క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సంఘ కాపరి రెవ. పాస్టర్ బక్కి. సత్యదాస్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే ఉపవాస ప్రార్థనను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ సత్యదాస్ మాట్లాడుతూ.. ఏసుక్రీస్తు మహా త్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే అని, శత్రువులను కూడా ప్రేమతో క్షమించాలన్న దయామయుడు ఏసుక్రీస్తు అని అన్నారు. లోక రక్షకుడైన ఏసుక్రీస్తు సమస్థ మానవాళి కోసం ప్రాణత్యాగం చేశారని ఆయన తెలిపారు. సాటి మనిషిని ప్రేమించటం బలహీనులకు అండగ నిలవడం కన్నా ఉత్తమమైన ధర్మం లేదన్న క్రీస్తు సందేశాన్ని ఈ గుడ్ ఫ్రైడే సందర్భంగా మననం చేసుకుందామని సత్యదాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ యూత్ సభ్యులు ఆలపించిన గుడ్ ఫ్రైడే ప్రత్యేక ఆలాపనలు క్రైస్తవ భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మండల కేంద్రమైన రాయవరంలో "క్రీస్తు సంఘం లవ్ అండ్ కేర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్" లో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఫౌండర్ మరియు అధ్యక్షులు పాస్టర్ రెవ. టీ నతానియేలు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు ప్రత్యేక గీతాలు ఆలపించి క్రీస్తు సిలువ వేయబడిన చరిత్రను క్రైస్తవ సహోదరులకు వివరించారు.చెల్లూరు గ్రామంలో పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ. జె.సాల్మన్ రాజు, లొల్ల గ్రామంలో రెవ. యం ప్రభావ్ కుమార్, కూర్మాపురం గ్రామంలో రెవ. వి శ్యామ్యూల్ రాజు, ఆధ్వర్యంలోనూ వెంటూరు, కురకాళ్లపల్లి, పసలపూడి, మాచవరం, సోమేశ్వరం, వెదురుపాక, వి.సావరం, నదురుబాద గ్రామాల లోని సంఘ కాపరుల ఆధ్వర్యంలో క్రైస్తవ ఆలయాలలో గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్థనలలో క్రైస్తవులు, క్రైస్తవేతరులు, మహిళలు, చిన్నారులు, పెద్దలుతో క్రైస్తవ ఆలయాలు కిక్కిరిసాయి.




## శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కాటన్ చర్చ్, రెబ్బేన సీఐ బుద్దే స్వామి.

**-అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపైన చర్యలు తప్పవు - గ్రామంలో కొత్త వ్యక్తుల కదలికను పోలీసులకు సమాచారం ఇవ్వాలి**

జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు,ఏ ఎస్ పి ఆసిఫాబాద్ చిత్తరంజన్ ఆదేశాల మేరకు రెబ్బేన సీఐ బుద్దే స్వామి, తిర్యానీ ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో అదనంగా ఇద్దరు ఎస్ఐలు, 45 మంది పోలీసు అధికారులు,సిబ్బందితో కలిసి శుక్రవారం తిర్యాని మండలంలోని నాయకపూ గూడా గ్రామంలో పోలీసులు ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. సుమారు 200 ఇళ్లను సోదాలు చేశారు. వాహనాలకు ఇన్సూరెన్స్, పత్రాలు, నెంబర్ ప్లేట్ లేని 12 వాహనాలు గుర్తించి వాటికీ మోటార్ వెహికల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా రెబ్బేన బుద్దే స్వామి మాట్లాడుతూ..

నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామాల్లోఎవరైనా



కొత్త వ్యక్తులు గాని నేరస్తులు వచ్చి గ్రామంలో షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని అన్నారు.ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా నిషేధిత గుడుంబా తయారీ, గంజాయిని విక్రహిచడం, కలప అక్రమ రవాణా, గుడుంబా, గంజాయి లాంటి అక్రమ వ్యాపారం, వంటి చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు, డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. వాహనాల సంబందించిన వపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ కలిగి ఉండాలి అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఉండి ఏదైనా ప్రమాదం జరిగిన సమయంలో ఇన్సూరెన్స్ వర్తించదు అని ఇన్సూరెన్స్ గడువు ముగిషాక దానిని రెనివల్ చేపించుకోవాలని సూచించారు. మహిళల భద్రతే పోలీసుల లక్ష్యం అన్నారు. మహిళలు, యువతులు, చిన్నపిల్లలతో మర్యాదగా ప్రవర్తించి వారిని గౌరవించాలి. మన కుటుంబ సభ్యులతో ఎంత మర్యాదగా ఉంటామో బయట వారితో కూడా అలాగే మెదలాలని సూచించారు. మహిళ పట్ల, చిన్న పిల్లలపట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వారిని మానసిక, శారీరకంగా హింసించిన వారిపట్ల చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ప్రజలు, మహిళలు ఆపద సమయంలో, ఎవరైనా చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన, యువకులు గుంపులు గా ఏర్పడి బహిరంగ మద్యపానం సేవించిన, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అన్నారు. ప్రజల రక్షణ, ప్రజలకు పోలీసులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారు అనే భరోసా నమ్మకం కలిగించే కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగానే కమ్యూనిటీ కాంటాక్ట్



పోలీసింగ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. గ్రామాల్లో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు. మీ గ్రామం లో ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే డయల్ 100 కు గాని సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వెంటనే చర్యలు చేపడతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు. సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని మనకు తెలిసినటువంటి నెంబర్ నుంచి వచ్చిన మెసేజ్లను లింకును ఓపెన్ చేయొద్దని, అత్యాశకు పోయి లాటరీ వచ్చిందని, లోన్ వచ్చిందని వచ్చిన, ఏదైనా గిఫ్ట్ లు వచ్చాయని ఫోన్ కాల్స్ వచ్చిన మెసేజ్ లు వచ్చినా వెంటనే వాటికి సమాధానమిస్తూ ఓటిపి లను పిన్ నెంబర్లను చెప్పొద్దు అని అన్నారు.

సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన ట్లయితే వెంటనే 1930 లేదా డయాల్ 100 కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలనీ కోరారు.

ఈ కార్యక్రమంలో రెబ్బేన ఎస్సై చంద్రశేఖర్, ఆర్ఎస్ఐ సందీప్, ఏఎస్ఐలు నారాయణ సింగ్, వేణుగోపాల్, తిర్యాణి పోలీస్ సిబ్బంది శంకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## ప్రేమ సహనం శాంతికి నిర్వచనం క్రీస్తు

**-మానవాళి పాప పరిహార్థం క్రీస్తు సిలువ మరణం -పాస్టర్ దూడ మహేష్**

ప్రేమ సహనం శాంతికి నిర్వచనం క్రీస్తు ప్రభువు అని, ఆయన చూపించిన మార్గంలో అందరు నడుస్తూ ప్రపంచం శాంతిమయం కావాలని, క్రీస్తు బోధ నలు ప్రపంచశాంతికి దిక్సూచి అని, యేసు అనుగ్రహం అందరిపై ఉండాలని పాస్టర్ దూడ మహేష్ పేర్కొన్నారు. క్రైస్తవుల పర్వదినం గుడ్ ఫ్రైడే పండుగ సందర్భంగా శుక్రవారం మంథని మున్సిపల్ పరిధి శ్రీపాద కాలనీ గల సీయోను చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకల్లో ఆయన మాట్లాడుతూ మానవాళి పాప పరిహార్థం క్రీస్తు సిలువ మరణం పొందాడని, ప్రేమ, సహనం, శాంతికి నిర్వచనం యేసు క్రీస్తు బోధనలు ప్రపంచ శాంతికి దిక్సూచి అని,




మానవవాళికి ప్రేమ, శాంతిమార్గం చూపిన మహనీయుడు యేసుక్రీస్తు అని అన్నారు. అతడి అనుగ్రహం అందరిపైనా ఉండాలని తెలిపారు. జీసస్ బోధనలతో ప్రపంచ శాంతి మయం కావాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఏసుక్రీస్తు ప్రభువు సత్యాన్ని ఏనాడు విడనాడలేదని, తను నమ్మిన సిద్ధాంతం కోసం, తన భక్తుల కోసం ప్రాణాలు అర్పించిన గొప్పమహా నీయుడని ఆయనను కొనియాడారు. క్రీస్తు బోధనలు అందరూ అవగతం చేసుకొని, సన్మార్గంలో ముందుకెళ్లాలని ఆయన తెలిపారు. యేసు దైవత్వము సంబంధించిన విద్యను క్రిస్టోలోజి అని పిలు స్తారని, చరిత్రకారులు మానవ చరిత్రను యేసు క్రీస్తు జీవించిన కాలాన్ని కొల మానంగా తీసుకుంటారు. క్రీస్తు జన్మించకముందు కాలాన్ని క్రీస్తుపూర్వం అని, క్రీస్తు జన్మించిన తర్వాత కాలనీ క్రీస్తుశకం అని పేర్కొంటారని వివరించారు. క్రీస్తు ప్రభువు సూచించిన మార్గంలో నడుస్తూ ప్రతి ఒక్కరి హృదయాల్లో ప్రేమ నిండాలని తెలిపారు. ప్రేమ, కరుణ, క్షమాగు ణాలను ఏసు తన జీవిత సందేశంగా మానవాళికి అందించారు.. ప్రతి మనిషి పరోపకార గుణం అలవరుచుకోకపోతే

జీవితానికి అర్థం ఉండదన్నారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను ద్యానించారు. అనంతరం శ్రీపాద కాలనీ చర్చి నుండి అంబేద్కర్ చౌక్ వరకు సిలువ ధ్యాన సువార్త ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ మంథని మార్క్, అజ్మీరా దయారాజు, కలువల సామ్యూల్, గద్దల రాజేష్, కాంపెల్లి దాస్, సంఘ పెద్దలు అంకరి కుమార్, ఎం కే జోసెఫ్, మంథని ప్రసాద్, అందే రమేష్, చింతకుంట్ల ప్రేమ్ కుమార్, దాసరి సదానందం, రామగిరి కుమార్, ఈర్ల సదా నందంతో పాటు స్త్రీల కమిటీ నాయకులు హేమలత పద్మజ ప్రేమాలత తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట పోలీస్ అధికారులను కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు మరియు ధర్మకర్తలు.

కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లంతకుంట లోని శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన పోలీసుల సేవలు చిరస్మరణీయమని, ఇల్లంతకుంట ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు అన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి



రవి, రూరల్ సీఐ కోరే కిషోర్, ఇల్లంతకుంట ఎస్ఐ రాజ్ కుమార్, వీణవంక ఎస్ఐ తోట తిరుపతిలను మర్యాద పూర్వకంగా కలిసి వారికి స్వామి వారి ప్రసాదం, మెమెంటో కళ్యాణం అక్షింతలు అందించి వారిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రామారావు మాట్లాడుతూ, 13 రోజులపాటు సాగిన బ్రహ్మోత్సవాలలో పోలీస్ శాఖ అందించిన సేవలు అభినందనీయమని వారిని ఈ సందర్భంగా కలుసుకొని చిరు సన్మానం చేయడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు.

పరమేశ్వర్, రవికిరణ్, గోపాల్ రెడ్డి, కిషన్ రెడ్డి, చిరంజీవి, రామ్ రెడ్డి, నాగరాజు, లావణ్య శ్రీనివాస్, నారాయణ రెడ్డి, రాజేందర్, మల్లేష్ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## భూభారతితో భూములకు పూర్తి భద్రత

**మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్**

ప్రజల భూములకు పూర్తి భద్రత, భరోసా కల్పించేందుకు భూభారతి చట్టాన్ని ప్రజాపాలనలో అందించడంతో ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని గోపాల్ పేట్ మండల టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మునిగల్ల ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.భూభారతి చట్టం అమలు,పై ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ గత ప్రభుత్వ దొరల హయాంలో నాలుగు గోడల మధ్య నలుగురు కలిసి రూపొందించిన రెవెన్యూ చట్టం ధరణితో ప్రజలకు మనశ్శాంతి లేకుండా చేసిందన్నారు. ఈ చట్టాన్ని స్వార్థప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడానికి గ్రామస్థాయి అధికార వ్యవ స్థలను కూడా రద్దు చేశారని తెలిపారు.అయినా,ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలన్నింటినీ ప్రజా పాలనలో దశలవారీగా అమలవుతున్నాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన భూభారతి చట్టం వందేళ్లు వర్ధిల్లుతుందని అభిప్రాయపడ్డారు.ఈ చట్టాన్ని సమర్థవంతంగా ప్రజలకు అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం సిద్ధమైందన్నారు.



## పోగొట్టుకున్న ఫోన్లను బాధితులకు అప్పగించిన చిట్యాల సీఐ డి మల్లేష్

పోగొట్టుకున్న ఫోన్లను శుక్రవారం చిట్యాల సిఐ డి మల్లేష్ బాధితులకు అప్పగించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో గల జూకల్ గ్రామానికి చెందిన సిరిగిరి రవీందర్ రెండు నెలల క్రితం తమ ఒప్పో మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్నాడు. అలాగే వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన ఉప్పుల రవీందర్ నెల క్రితం తన రెడ్ మీ ఫోన్ ను పోగొట్టుకోని..చిట్యాల పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా.. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా చిట్యాల పోలీసులు ఫోన్లను గుర్తించారు. కాగా శుక్రవారం చిట్యాల ఎస్ఐ శ్రవణ్ కుమార్ తో కలిసి చిట్యాల సిఐ డి మల్లేష్ బాధితులకు ఫోన్లను అప్పగించారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించిన కానిస్టేబుల్ లాల్ సింగ్ ని సీఐ మల్లేష్ అభినందించారు.



KR TV మన క్రాంతి



# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**ప్రత్యేక ప్రార్థనలు చేసిన క్రైస్తవులు**

**మానవాళి పాప పరిహారార్థం కోసమే ఏసుక్రీస్తు కలువరి సిలువలో మరణం**

**పాస్టర్ కులేరి కిషోర్ కుమార్**



ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 18, (క్రాంతిన్యూస్ ) : రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు గ్రామాలలో గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని అల్మాస్ పూర్ గ్రామంలో గల ఐపీసీ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, ఏసుక్రీస్తు శిలువ మరణాన్ని గూర్చి ప్రత్యేక పాటలు పాడుతూ ఆరాధనలు నిర్వహించారు. ఏసుక్రీస్తు మానవాళి పాపముల పరిహారార్థం కలవరి సిలువలో బలి అయ్యారని. మానవాళి పాప శాపంలను కొట్టివేయడానికి ఏసుక్రీస్తు కలువరి సిలువలో చివరి రక్తపు బొట్టు వరకు రక్తం చిందించారని పాస్టర్ కులేరి కిషోర్ కుమార్ క్రైస్తవులకు బోధించారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవులు ఉపవాస ప్రార్థనలో పాల్గొని ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను క్రైస్తవులు జ్ఞాపకం చేసుకున్నారు, ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు పాస్టర్లు ఏసుదాస్, రాజేష్, అబ్రహం, క్రీస్తు దాస్, ప్రేమ్ కుమార్, గిద్యోను, మధుబాబు, అనిల్, బెంజి, గోవర్ధన్, సొలోమోన్, వివిధ గ్రామాల క్రైస్తవులు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు,





# తెలంగాణ గుండె నిండుగా..

## గులాబీ జెండా పండుగ

**-సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి**



మొగుళ్లపల్లి18 ఏప్రిల్ క్రాంతిన్యూస్ : తెలంగాణ గుండె నిండుగా..గులాబీ జెండా పండుగను నిర్వహించుకుందామని సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు అనేక విధాలుగా అండదండగా ఉండి..సంక్షేమ పథకాలను అందించి..వారిని అన్ని రకాలుగా అభివృద్ధి పరిచిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనకే ప్రజలు బెంబేలెత్తిపోతున్నారన్నారు. ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క పథకం కూడా సరిగా అమలు చేయడం లేదని ఎద్దేవా చేశారు. ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ వైపే చూస్తున్నారని, బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని, బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సందర్భంగా గ్రామ, గ్రామాన గులాబీ జెండాను ఎగురవేసి.. దండుగా కదలి రావాలని ఆయన బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. పండుగ వాతావరణంలో బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలను ఏడాది పాటు నిర్వహించాలన్నారు.

# గాయంతో ఫిలిఫ్స్ ఔట్..

## జట్టులో మాజీ కెప్టెన్

స్పోర్ట్స్ న్యూస్,18 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):ఐపీఎల్18వ ఎడిషన్‌లో పలు జట్లు కీలక ఆటగాళ్ల సేవల్ని కోల్పోతున్నాయి. గాయపడినవాళ్ల స్థానంలో కొత్తవాళ్లను తీసుకుంటున్నాయి. తాజాగా గుజరాత్ టైటాన్స్ జట్టు ఆల్‌రౌండర్ గ్లెన్ ఫిలిఫ్స్ ఐపీఎల్‌కు దూరమయ్యాడు. దాంతో, అతడి స్థానాన్ని మరొక ఆల్‌రౌండర్‌తో భర్తీ చేసింది గుజరాత్. శ్రీలంక ఆటగాడు దసున్ శనక తో ఈమధ్యే ఒప్పందం చేసుకుంది. లంక మాజీ కెప్టెన్ అయిన శనక సుదీర్ఘ టీ20 అనుభవం తమకు కలిసి వస్తుందని గుజరాత్ యాజమాన్యం భావిస్తోంది. పొట్టి ఫార్మాట్‌లో అంతర్జాతీయంగా వందకు పైగా మ్యాచ్‌లు ఆడిన శనకకు గుజరాత్ రూ.75 లక్షలు చెల్లించనుంది. ఈ విషయాన్ని గుజరాత్ యాజమాన్యం ఓ ప్రకటనలో వెల్లడించింది.

సబ్‌స్టిట్యూట్‌గా వచ్చి..

గుజరాత్ స్క్వాడ్‌లోని ఫిలిఫ్స్ ఒక్క మ్యాచ్ కూడా పూర్తిగా ఆడకుండానే ఐపీఎల్ నుంచి తప్పుకున్నాడు. సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌లో అతడు సబ్‌స్టిట్యూట్ ఫిల్డర్‌గా మైదానంలోకి వచ్చాడు. అయితే.. ఫీల్డింగ్ చేస్తుండగా గజ్జల్లో గాయమైంది. దాంతో, అతడు నొప్పితో మైదానం వీడాడు. వైద్య పరీక్షల అనంతరం ఫిలిఫ్స్‌కు విశ్రాంతి అవసరమని చెప్పారు. అందువల్ల ఈ కివీస్ ఆల్‌రౌండర్ స్వదేశం బయల్దేరి వెళ్లాడు. అతడి స్థానంలో.. అంతే ప్రతిభావంతుడైన శ్రీలంక మాజీ సారథి దసున్ శనకను తీసుకుంది గుజరాత్ ఫ్రాంఛైజీ.

# అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



ముస్తాబాద్ 18 ఏప్రిల్ క్రాంతిన్యూస్ ప్రతినిధి: రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని మొట్లయిపల్లి మద్దికుంట మోహినికుంట ముస్తాబాద్ గ్రామాలలో ఈరోజు కురిసిన అకాల వర్షాలకు వరి పంట పొలాలతో పాటు మామిడి చెట్లు విరిగి కాయలు రాలిపోయి తోటలు పూర్తిగా నష్టపోవడం జరిగిందని రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట అకాల వర్షాలకు పూర్తిగా నేలపాలు అయిందని ప్రభుత్వం వెంటనే స్పందించి పంటలు నష్టపోయిన రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు



# మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం కాప్రా సిఐటియు కార్యాలయంలో జరిగింది మే 20వ తేదీన దేశవ్యాప్త జాతీయ సమ్మె విజయవంతం చేయండి

కుత్బుల్లాపూర్ ,18 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): కేంద్ర,రాష్ట్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్, అసోసియేషన్ల పిలుపు లో భాగంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం కాప్రా సిఐటియు కార్యాలయంలో జరిగింది. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసహరించుకోవాలని, కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ లను రద్దు చేయాలని

అందులో భాగంగా తేదీ 24/4/25 గురువారం నాడు సాయంత్రం 5 గంటలకు పొట్లూరు నాగేశ్వరరావు భవన్ ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం నందు AITUC, INTUC, CITU, IFTU,TUCI, HMS, TNTUC, BRTU, AIUTUC మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.



# ఛలో వరంగల్ బహిరంగ సభకు సమావేశం ఏర్పాటు చేసిన అల్వాల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు

వనపర్తి ప్రతినిధి 18ఏప్రిల్,(క్రాంతిన్యూస్ ): బీఆర్ఎస్ పార్టీ పుట్టి 25 వసంతాలు అయిన సందర్భంగా ఈ నెల 27న వరంగల్ లో జరిగే పార్టీ రజతోత్సవ బహిరంగ సభ కు తరలివెళ్లాలని అల్వాల గ్రామంలో ఛలో వరంగల్ బహిరంగ సభకు పెద్ద వెంకట్ రెడ్డి నివాసం లో సమావేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రవీందర్ రెడ్డి,బాల కృష్ణ యాదవ్, బాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి,సాయి రెడ్డి,పెద్ద బాల్ రెడ్డి, సునిల్ రెడ్డి, మన్నెపు రెడ్డి, తిమ్మారెడ్డి, శ్రీనివాస్ యాదవ్,చిన్న బాల్ రెడ్డి, కృష్ణయ్య, భాస్కర్, ఓంకా రెడ్డి, వెంకట్ రాములు, మోహన్, రాములు, ఆశన్న, నడిపి కథలు, కొండన్న యాదవ్, ఆటో కృష్ణయ్య, సంస్థ రాములు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నీతా అంబానీ దగ్గరికి వెళ్లిన ఇషాన్..

# ప్రేమగా చెంప నిమిరిన మాజీ ఓనర్!



**స్పోర్ట్స్ న్యూస్,18 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):ఐపీఎల్-2025 లో ముంబై ఇండియన్స్- సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ సందర్భంగా గురువారం ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. రైజర్స్ స్టార్ బ్యాటర్ ఇషాన్ కిషన్ .. ముంబై జట్టు యజమాని నీతా అంబానీ ని కలిశాడు. ముంబై చేతిలో ఓటమి అనంతరం తన మాజీ ఓనర్ దగ్గరకు వెళ్లి మర్యాదపూర్వకంగా పలకరించాడు.**

ప్రేమగా చెంప నిమిరిన మాజీ ఓనర్

**బదులుగా ఇషాన్ కిషన్ చేతిని పట్టుకుని.. తల్లి మాదిరి ప్రేమపూర్వకంగా నీతా అంబానీ అతడి చెంప నిమిరారు. ఓటమికి కుంగిపోవాల్సిన పనిలేదన్నట్లుగా ఇషాన్‌ను ఓదార్చారు. ఇందుకు సంబంధించిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.**

**ఈ నేపథ్యంలో లక్నో సూపర్ జెయింట్స్ ఓనర్ సంజీవ్ గోయెంకాపై మీమ్స్ పేలుతున్నాయి. "తమ జట్టుతో ప్రయాణించిన మాజీ ఆటగాడి పట్ల నీతా తల్లిలా ప్రేమను కురిపిస్తుంటే.. గోయెంకా మాత్రం ఒక్క మ్యాచ్‌లో ఓడినా తమ కెప్టెన్లను అందరి ముందే ఉతికి ఆరేస్తాడు.. ఇదే ఈ ఇద్దరికి ఉన్న తేడా" అంటూ ముంబై అభిమానులు వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు.**

**కాగా 2016లో ఇషాన్ కిషన్ ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు. గుజరాత్ లయన్స్ అతడిని రూ. 35 లక్షల కనీస ధరకు కొనుగోలు చేయగా.. రెండేళ్ల పాటు అదే జట్టుకు ఆడి 319 పరుగులు చేశాడు.**

ముంబైతో సుదీర్ఘ అనుబంధం

**అయితే, గుజరాత్ ఫ్రాంఛైజీ ఐపీఎల్ నుంచి కనుమరుగైన తర్వాత ముంబై ఇండియన్స్ ఇషాన్ కిషన్‌ను కొనుగోలు చేసింది. 2018 వేలంలో ఈ ఎడమచేతి వాటం బ్యాటర్‌ను సొంత చేసుకోగా.. రోహిత్ శర్మ కెప్టెన్సీలో ఆ ఏడాది 500కు పైగా పరుగులు సాధించాడు. అప్పటి నుంచి ఏడేళ్లపాటు ముంబై జట్టుకు ప్రాతినిథ్యం వహించాడు. 2022 వేలంలో అత్యధికంగా రూ. 15.25 కోట్ల ధర పలికాడు.**

రూ. 11.25 కోట్లకు రైజర్స్‌కు సొంతం

**అయితే, మెగా వేలం-2025కి ముందు ముంబై ఇషాన్ కిషన్‌ను వదిలేసింది. ఈ క్రమంలో వేలంపాటలోనూ అతడిని కొనుగోలు చేసేందుకు పెద్దగా ఆసక్తి చూపించలేదు. ఇక అతడి కోసం ఇతర ఫ్రాంఛైజీలతో పోటీ పడి మరీ సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ. 11.25 కోట్లకు ఇషాన్‌ను కొనుక్కుంది.**

**ఇప్పటి వరకు ఐపీఎల్-2025లో విధ్వంసకర శతకం (106 నాటౌట్) బాదడం మినహా ఇషాన్ ఆకట్టుకోలేకపోతున్నాడు. ఏడు మ్యాచ్‌లలో కలిపి అతడు సాధించిన పరుగులు 138.**

# ఆకలి సరిగ్గా అవడం లేదా.. ఆహారం తినాలనిపించడం లేదా..

హెల్త్ న్యూస్,18 ఏప్రిల్ (క్రాంతిన్యూస్): తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోతే అజీర్తి ఏర్పడుతుంది. దీంతో ఆకలి వేయదు. ఆహారం తక్కువగా తింటారు. ఆకలి తగ్గేందుకు పలు ఇతర కారణాలు కూడా ఉంటాయి. జీర్ణాశయంలో ఎంజైమ్‌లు లేదా జీర్ణ రసాల ఉత్పత్తి తగ్గడం, లివర్ పనితీరు మందగించడం, మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యలు ఉండడం వంటి కారణాల వల్ల కూడా ఆకలి ఉండదు. దీంతో ఆహారం సరిగ్గా తినలేకపోతుంటారు. అయితే పలు రకాల చిట్కాలను పాటిస్తే అజీర్తిని తగ్గించి ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేయవచ్చు. దీంతో ఆకలి కూడా పెరుగుతుంది. ఆకలి అసలు లేని వారు కొన్ని చిట్కాలను పాటిస్తే ఎంతో మేలు జరుగుతుంది. ఇక ఆ చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.



మిరియాలు..

ఆకలిని పెంచడంలో మిరియాలు అద్భుతంగా పనిచేస్తాయి. మిరియాలను పొడిగా చేసి చిటికెడు మోతాదులో తీసుకుని కాస్త తేనెతో కలిపి ఉదయం, సాయంత్రం భోజనానికి 30 నిమిషాల ముందు చప్పరించాలి. దీంతో అజీర్తి తగ్గుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. మిరియాల పొడిని మజ్జిగలో కలిపి తాగుతున్నా ఉపశమనం లభిస్తుంది. ఆకలి పెరుగుతుంది. మిరియాలలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థలో ఎంజైమ్‌ల ఉత్పత్తిని పెంచుతాయి. జీర్ణ రసాలు సక్రమంగా ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. దీంతో ఆకలి పెరుగుతుంది. మిరియాలను తేనెతో కలిపి తినడం వల్ల రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే మలబద్ధకం తగ్గుతుంది. మిరియాలతో కషాయం తయారు చేసి కూడా తాగవచ్చు.

అల్లం రసం..

ఆకలిని పెంచేందుకు అల్లం రసం కూడా ఎంతో పనిచేస్తుంది. ఒక టీస్పూన్ అల్లం రసాన్ని ఉదయం, సాయంత్రం భోజనానికి ముందు సేవించాలి. అల్లంలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవన్నీ పైత్యాన్ని తగ్గిస్తాయి. వికారం, అజీర్తి సమస్యల నుంచి బయట పడేస్తాయి. ఆకలి పెరిగేలా చేస్తాయి. ఆకలి లేని వారు రోజూ అల్లం రసాన్ని తాగుతుంటే ఫలితం ఉంటుంది. అలాగే ఉసిరికాయ జ్యూస్‌ను రోజూ తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఉసిరికాయల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థలో ఉండే ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. దీంతో అజీర్తి తగ్గి ఆకలి పెరుగుతుంది. రోజూ ఉదయం పరగడుపునే 30 ఎంఎల్ మోతాదులో ఉసిరికాయ జ్యూస్‌ను తాగుతుంటే మంచి ఫలితం ఉంటుంది.

యాలకులు..

యాలకులను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. భోజనం చేసిన తరువాత రాత్రి పూట ఒక యాలక్కాయను నేరుగా అలాగే నమిలి తినాలి. ఇది అజీర్తిని తగ్గిస్తుంది. జీర్ణాశయంలో గ్యాస్ ఉత్పత్తిని అరికడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. దీంతో ఆకలి పెరుగుతుంది. యాలకులను తినడం వల్ల రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. అలాగే నోట్లో ఉండే బ్యాక్టీరియా తగ్గుతుంది. నోటి దుర్వాసన నుంచి ఉపశమనం లభిస్తుంది. యాలక్కాయను రాత్రిపూట తింటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. నిద్ర చక్కగా పడుతుంది. పిప్పిళ్ల చూర్ణం పావు టీస్పూన్ మోతాదులో తీసుకుని దానికి ఒక టీస్పూన్ తేనెను కలిపి రాత్రి పూట నిద్రకు ముందు తీసుకోవాలి. ఈ మిశ్రమం ద్వారా ఆకలి పెరగడమే కాదు, పొట్ట దగ్గరి కొవ్వు కూడా కరుగుతుంది. ఇలా పలు చిట్కాలను పాటిస్తే ఆకలిని పెంచుకోవడమే కాదు, ఇతర ప్రయోజనాలను కూడా పొందవచ్చు.

# మీ కళ్లు తరచూ పొడిబారుతున్నాయా?

హెల్త్ న్యూస్,18 ఏప్రిల్ (క్రాంతిన్యూస్): కళ్లు తరుచూ దురద పెడుతున్నా, నీరు కారుతున్నా, చికాకు కలిగిస్తూ వెలుతురును చూడలేకపోయినట్లయితే మీరు 'కళ్లు పొడిబారడం' అనే సమస్యతో బాధపడుతున్నారని అర్థం. ఈ సమస్య ఎందుకు వస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం. నేషనల్ ఐ ఇన్స్టిట్యూట్ నిపుణులు పేర్కొంటున్నారు. అలాగే కంటిలోని తడి ఆవిరిగా మారిపోవడాన్ని(ఎవాపరేషన్) నివారిస్తాయని సూచిస్తున్నారు. ఈ గ్రంథులు సరిగా పనిచేయకపోతే కంట్లోని నీటిపొర సాధారణం కంటే వేగంగా ఆవిరవుతుందని క్లీవ్లాండ్ క్లినిక్ పేర్కొంది.




గంటల తరబడి డిజిటల్ స్క్రీన్లు చూడటం : కళ్లు పొడిబారడం వల్ల దురద, నీరు కారడం, ఎర్రగా మారడం, నొప్పి, చికాకుతో పాటు మసకగా కనిపించడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. మొబైల్/కంప్యూటర్ స్క్రీన్లను ఎక్కువసేపు చూడటం వల్ల ఈ లక్షణాలన్నీ మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంటుందని నిపుణులు వివరిస్తున్నారు. మనం మొబైల్/కంప్యూటర్ స్క్రీన్లను కూడా పలు లక్షణాలను పేర్కొంది. తదేకంగా చూసినప్పుడు కళ్లను ఆర్పడం తగ్గిస్తామని పేర్కొంటున్నారు. ఇలా చేయడం వల్ల కంట్లోని తడి ఆవిరయ్యే ప్రక్రియ వేగవంతం అవుతుందని అంటున్నారు.

రకరకాల కారణాలతో కళ్లపై ఉండే టియర్ ఫిల్మ్ ప్రభావితం కావడం వల్లనే అవి పొడిబారతాయని నిపుణులు అంటున్నారు. టియర్ ఫిల్మ్? అనేది లిపిడ్ లేయర్, ఆక్వాస్ లేయర్, మ్యూకర్ లేయర్ అనే మూడు పొరలతో ఏర్పడుతుంది. ఈ మూడు పొరల కలయిక వల్ల కళ్లు శుభ్రంగా, తడిగాను ఉంటాయి. వీటిలో ఏవైనా మార్పులు వస్తే కళ్లు పొడిబారతాయి. అయితే, ఇది తీవ్రమైన సమస్య ఏమీ కాదని నిపుణులు పేర్కొంటున్నారు. కానీ చాలా పెబ్బందిగా ఉంటుందని వివరిస్తున్నారు.

కళ్లు పొడిబారడానికి కారణాలు ఏంటి? : టియర్ ఫిల్మ్ సరిగ్గా పనిచేయకపోవడానికి చాలా కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. మెబోమియన్ గ్రంథులు సక్రమంగా పనిచేయకపోవడం వల్లనే కళు పొడిబారతాయని పేర్కొన్నారు. దీంతో పాటు అటో ఇమ్యూన్ వ్యాధులు, కాంటాక్ట్ లెన్స్?లు వాడటం, హార్మోన్ల మార్పులు, కొన్ని రకాల ఔషధాల వాడకం వల్ల కళ్లు పొడిబారతాయని వివరిస్తున్నారు. కనురెప్పల్లో ఉండే మెబోమియన్ గ్రంథులు టియర్ ఫిల్మ్?ను తయారు చేసే లిపిడ్లను స్రవిస్తాయని

నివారణ, చికిత్స : కళ్లు పొడిబారడాన్ని నివారించేందుకు మాయో క్లినిక్ కొన్ని సిఫార్సులు చేసింది. కళ్లలోకి దుమ్మూధూళి పడకుండా జాగ్రత్తగా ఉండాలి. మొబైల్/ కంప్యూటర్ల స్క్రీన్లను తదేకంగా చూడాల్సి వస్తే మధ్యమధ్యలో కళ్లకు విశ్రాంతి ఇవ్వాలి. కంటి స్థాయికి దిగువన కంప్యూటర్ స్క్రీన్ ఉండేలా చర్యలు తీసుకోవాలి. మరీ ముఖ్యంగా తరచు కళ్లను ఆర్పాలి. ధూమపానం అలవాటు ఉన్నవారికి దూరంగా ఉండాలి. కళ్లను తడిగా ఉంచుకోవడానికి డాక్టర్లు సిఫారసు చేసిన కంటి చుక్కల్ని వాడాలని నిపుణులు సూచిస్తున్నారు. అంతే కాకుండా గోరువెచ్చని నీటితో కనురెప్పలను శుభ్రం చేసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుందని నిపుణులు అంటున్నారు. దీంతో పాటు కళ్ల చుట్టూ సుతిమెత్తగా మసాజ్ లాంటివి చేయాలని పేర్కొన్నారు. ఇలా చేయడం వల్ల కంటి గ్రంథుల నుంచి విడుదలైన కొవ్వులు కరిగిపోతాయని

# మెదడు పనితీరును పెంచే ఫుడ్




హెల్త్ న్యూస్,18 ఏప్రిల్ (క్రాంతిన్యూస్): బ్రెయిన్ పవర్. మెదడు పనితీరును పెంచుకునేందుకు ఇప్పుడు చెప్పబోయే పదార్థాలు తీసుకుంటుంటే చాలు. అవేమిటో తెలుసుకుందాము.ఒమేగా ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉండే చేపలు ,బ్లూబెర్రీస్‌లోని యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తాయి.బ్రోకలీలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ కె ఉంటాయి.వాల్‌నట్స్‌లో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్ ఇ మెదడుకు మంచివి. గుమ్మడికాయ గింజల్లో ఇనుము, జింక్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి.డార్క్ చాక్లెట్ జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది .సిట్రస్ పండ్లు మెదడుకు కూడా మంచివి.

# చెడు కొవ్వును తగ్గించుకోండి ఇలా

హెల్త్ న్యూస్,18 ఏప్రిల్ (క్రాంతిన్యూస్): శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరిగితే అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. గుండెపోటు దగ్గర్నుంచి ఎన్నో అనారోగ్య రుగ్మతలు చుట్టుముడతాయి.



శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గించుకోవాలనుకుంటున్నారా.. ఐతే ఈ ఆహారాలు తినవచ్చు.అధిక కొలెస్ట్రాల్ శరీరానికి చాలా సమస్యాత్మకం. జామపండులో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి ఎల్ డి ఎల్ కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి.. దానిమ్మలోని పాలీఫెనాల్స్ ఎల్ డి ఎల్ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి.బొప్పాయిలో ఉండే పపైన్ అనే ఎంజైమ్ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. నారింజ కూడా కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది.అరటిపండ్లలోని పొటాషియం కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తుంది.పుచ్చకాయలోని లైకోపీన్ ఎల్ డి ఎల్ కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది.



# క్రీడలు





## ఆరోజు నాకు కోపం వచ్చింది.. అందుకే అలా అరిచాను: రోహిత్

స్పోర్ట్స్ న్యూస్,18 ఏప్రిల్ (క్రాంతిన్యూస్): టీమిండియా టెస్టు, వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ మైదానంలో వ్యూహాలతోనే కాకుండా.. తనదైన శైలిలో సెటైర్లు పేలుస్తూ అభిమానులను ఆకట్టుకుంటాడు. ఒక్కోసారి తన సరదా చేష్టలతో సహచర ఆటగాళ్లను ఆటపట్టించే హిట్‌మ్యాన్.. కీలక సమయాల్లో మాత్రం గంభీరంగా మారిపోతాడు. అలా ఇంగ్లండ్ తో 2024 నాటి టెస్టు మ్యాచ్‌లో రోహిత్ శర్మ అన్న మాటలు స్టంప్ మైకులో రికార్డయ్యాయి.



గార్డెన్‌లో తిరిగేందుకు వచ్చారా?

"ఇక్కడ ఎవరూ ఖాళీగా.. పనీపాటా లేకుండా గార్డెన్‌లో తిరిగేందుకు రాలేదు" అంటూ సహచర ఆటగాళ్లను ఒకింత తీవ్ర స్వరంతోనే మందలించాడు. అప్పట్లో వైరల్ అయిన ఈ వ్యాఖ్యలపై రోహిత్ శర్మ తాజాగా స్పందించాడు.

"ఆరోజు వైజాగ్‌లో మ్యాచ్. ఓవర్ పూర్తయ్యే సమయంలో మా వాళ్లు ఏదో వాకింగ్‌కు వచ్చినట్లు గార్డెన్‌లో నడిచినట్లుగా అటూ ఇటూ తిరుగుతున్నారు.

ఒక్కరూ పరిగెత్తడం లేదు. మైదానంలో చురుగ్గా లేనేలేరు. మ్యాచ్ చేజారిపోతుందేమోననిపించింది. అది మాకు అతి ముఖ్యమైన, తప్పక గెలవాల్సిన మ్యాచ్. అందుకే ఈరోజు మనమంతా ఇంకాస్త ఎక్కువగా శ్రమించాలి అని మా వాళ్లకు ఆరోజు పొద్దునే గట్టిగా చెప్పాను.

అందుకే నాకు కోపం వచ్చింది

కానీ వాళ్లేమో గ్రౌండ్‌లో సరదాగా చక్కర్లు కొడుతున్నారు. అప్పుడు మేము ఒక్క వికెట్ అయినా తీయాలని పరితపించిపోతున్నాం. కానీ ఎవరూ అందుకు తగ్గ ప్రయత్నం చేసినట్లు అనిపించలేదు. అందుకే నాకు కోపం వచ్చింది. మా వాళ్లకు గట్టిగానే క్లాస్ తీసుకున్నా. ప్రత్యర్థి జట్టు భాగస్వామ్యాలను కూల్చాలని చెప్పా. అలాంటి సమయంలో సమిష్టిగా పనిచేస్తేనే ఫలితం వస్తుంది. అయితే, మా వాళ్లు ఎవరి పనిలో వాళ్లు బిజీగా ఉన్నట్లు కనిపించింది. అందుకే అలా అన్నాను" అని రోహిత్ శర్మ జియోహాట్‌స్టార్‌తో మాట్లాడుతూ గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నాడు.

106 పరుగుల తేడాతో గెలుపు

కాగా గతేడాది ఐదు టెస్టులు ఆడేందుకు ఇంగ్లండ్ భారత పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా విశాఖపట్నంలో ఇరుజట్ల మధ్య రెండో టెస్టు జరిగింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా ఇంగ్లండ్‌ను 106 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించింది. తొలి టెస్టులో ఓడిన రోహిత్ సేన.. ఆ తర్వాత మిగతా నాలుగు గెలిచి.. 4-1తో సిరీస్ కైవసం చేసుకుంది.

ఇదిలా ఉంటే.. రోహిత్ శర్మ ప్రస్తుతం ఐపీఎల్-2025తో బిజీగా ఉన్నాడు. ముంబై ఇండియన్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న అతడు ఇంత వరకు తన స్థాయికి తగ్గట్లుగా రాణించలేదు. ఇప్పటి వరకు ఆరు మ్యాచ్‌లు ఆడి కేవలం 82 పరుగులు మాత్రమే చేయగలిగాడు.

కాగా ఐపీఎల్-2025 ఆరంభానికి ముందు చాంపియన్స్ ట్రోఫీ-2025 రూపంలో రోహిత్ టీమిండియాకు ఐసీసీ టైటిల్ అందించాడు. అంతకు ముందు టీ20 ప్రపంచకప్-2024లోనూ టీమిండియాను చాంపియన్‌గా నిలిపి దిగ్గజ కెప్టెన్ల జాబితాలో చేరిపోయాడు.

ఇ?క భారత్‌కు పొట్టి ప్రపంచకప్ అందించిన తర్వాత దిగ్గజ బ్యాటర్ విరాట్ కోహ్లితో కలిసి రోహిత్ శర్మ అంతర్జాతీయ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేవలం లీగ్ క్రికెట్‌లో మాత్రమే అతడు పొట్టి ఫార్మాట్లో ఆడుతున్నాడు. కాగా ముంబై ఇండియన్స్‌కు ఏకంగా ఐదు సార్లు ట్రోఫీ అందించిన కెప్టెన్‌గా ఘనత సాధించిన రోహిత్ శర్మ.. గతేడాది నుంచి ఆటగాడిగా కొనసాగుతున్నాడు.

## గాయంతో ఫిలిఫ్స్ ఔట్.. జట్టులో మాజీ కెప్టెన్



స్పోర్ట్స్ న్యూస్,18 ఏప్రిల్ (క్రాంతిన్యూస్): ఐపీఎల్18వ ఎడిషన్‌లో పలు జట్లు కీలక ఆటగాళ్ల సేవల్ని కోల్పోతున్నాయి. గాయపడినవాళ్ల స్థానంలో కొత్తవాళ్లను తీసుకుంటున్నాయి. తాజాగా గుజరాత్ టైటాన్స్ జట్టు ఆల్‌రౌండర్ గ్లెన్ ఫిలిఫ్స్ ఐపీఎల్‌కు దూరమయ్యాడు. దాంతో, అతడి స్థానాన్ని మరొక ఆల్‌రౌండర్‌తో భర్తీ చేసింది గుజరాత్. శ్రీలంక ఆటగాడు దసున్ శనక తో ఈమధ్యే ఒప్పందం చేసుకుంది. లంక మాజీ కెప్టెన్ అయిన శనక సుదీర్ఘ టీ20 అనుభవం తమకు కలిసి వస్తుందని గుజరాత్ యాజమాన్యం భావిస్తోంది. పొట్టి ఫార్మాట్‌లో అంతర్జాతీయంగా వందకు పైగా మ్యాచ్‌లు ఆడిన శనకకు గుజరాత్ రూ.75 లక్షలు చెల్లించనుంది. ఈ విషయాన్ని గుజరాత్ యాజమాన్యం ఓ ప్రకటనలో వెల్లడించింది.

సబ్‌స్టిట్యూట్‌గా వచ్చి..

గుజరాత్ స్క్వాడ్‌లోని ఫిలిఫ్స్ ఒక్క మ్యాచ్ కూడా పూర్తిగా ఆడకుండానే ఐపీఎల్ నుంచి తప్పుకున్నాడు. సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌లో అతడు సబ్‌స్టిట్యూట్ ఫిల్డర్‌గా మైదానంలోకి వచ్చాడు. అయితే.. ఫీల్డింగ్ చేస్తుండగా గజ్జల్లో గాయమైంది. దాంతో, అతడు నొప్పితో మైదానం వీడాడు. వైద్య పరీక్షల అనంతరం ఫిలిఫ్స్‌కు విశ్రాంతి అవసరమని చెప్పారు. అందువల్ల ఈ కివీస్ ఆల్‌రౌండర్ స్వదేశం బయల్దేరి వెళ్లాడు. అతడి స్థానంలో.. అంతే ప్రతిభావంతుడైన శ్రీలంక మాజీ సారథి దసున్ శనకను తీసుకుంది గుజరాత్ ఫ్రాంఛైజీ.

## నీతా అంబానీ దగ్గరికి వెళ్లిన ఇషాన్.. ప్రేమగా చెంప నిమిరిన మాజీ ఓనర్!

స్పోర్ట్స్ న్యూస్,18 ఏప్రిల్ (క్రాంతిన్యూస్): ఐపీఎల్-2025 లో ముంబై ఇండియన్స్- సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ సందర్భంగా గురువారం ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. రైజర్స్ స్టార్ బ్యాటర్ ఇషాన్ కిషన్ .. ముంబై జట్టు యజమాని నీతా అంబానీ ని కలిశాడు. ముంబై చేతిలో ఓటమి అనంతరం తన మాజీ ఓనర్ దగ్గరకు వెళ్లి మర్యాదపూర్వకంగా పలకరించాడు.



ప్రేమగా చెంప నిమిరిన మాజీ ఓనర్

బదులుగా ఇషాన్ కిషన్ చేతిని పట్టుకుని.. తల్లి మాదిరి ప్రేమపూర్వకంగా నీతా అంబానీ అతడి చెంప నిమిరారు. ఓటమికి కుంగిపోవాల్సిన పనిలేదన్నట్లుగా ఇషాన్‌ను ఓదార్చారు. ఇందుకు సంబంధించిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

ఈ నేపథ్యంలో లక్నో సూపర్ జెయింట్స్ ఓనర్ సంజీవ్ గోయెంకాపై మీమ్స్ పేలుతున్నాయి. "తమ జట్టుతో ప్రయాణించిన మాజీ ఆటగాడి పట్ల నీతా తల్లిలా ప్రేమను కురిపిస్తుంటే.. గోయెంకా మాత్రం ఒక్క మ్యాచ్‌లో ఓడినా తమ కెప్టెన్లను అందరి ముందే ఉతికి ఆరేస్తాడు.. ఇదే ఈ ఇద్దరికి ఉన్న తేడా" అంటూ ముంబై అభిమానులు వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు.

కాగా 2016లో ఇషాన్ కిషన్ ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు. గుజరాత్ లయన్స్ అతడిని రూ. 35 లక్షల కనీస ధరకు కొనుగోలు చేయగా.. రెండేళ్ల పాటు అదే జట్టుకు ఆడి 319 పరుగులు చేశాడు.

ముంబైతో సుదీర్ఘ అనుబంధం

అయితే, గుజరాత్ ఫ్రాంఛైజీ ఐపీఎల్ నుంచి కనుమరుగైన తర్వాత ముంబై ఇండియన్స్ ఇషాన్ కిషన్‌ను కొనుగోలు చేసింది. 2018 వేలంలో ఈ ఎడమచేతి వాటం బ్యాటర్‌ను సొంత చేసుకోగా.. రోహిత్ శర్మ కెప్టెన్సీలో ఆ ఏడాది 500కు పైగా పరుగులు సాధించాడు. అప్పటి నుంచి ఏడేళ్లపాటు ముంబై జట్టుకు ప్రాతినిథ్యం వహించాడు. 2022 వేలంలో అత్యధికంగా రూ. 15.25 కోట్ల ధర పలికాడు.

రూ. 11.25 కోట్లకు రైజర్స్‌కు సొంతం

అయితే, మెగా వేలం-2025కి ముందు ముంబై ఇషాన్ కిషన్‌ను వదిలేసింది. ఈ క్రమంలో వేలంపాటలోనూ అతడిని కొనుగోలు చేసేందుకు పెద్దగా ఆసక్తి చూపించలేదు. ఇక అతడి కోసం ఇతర ఫ్రాంఛైజీలతో పోటీ పడి మరీ సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ. 11.25 కోట్లకు ఇషాన్‌ను కొనుక్కుంది.

ఇప్పటి వరకు ఐపీఎల్-2025లో విధ్వంసకర శతకం (106 నాటౌట్) బాదడం మినహా ఇషాన్ ఆకట్టుకోలేకపోతున్నాడు. ఏడు మ్యాచ్‌లలో కలిపి అతడు సాధించిన పరుగులు 138.

## సింగపూర్‌లో ఐసీసీ వార్షిక సదస్సు.. ఆ మూడు కీలక నిర్ణయాలు తీసుకుంటారా..?



స్పోర్ట్స్ న్యూస్,18 ఏప్రిల్ (క్రాంతిన్యూస్): అంతర్జాతీయ క్రికెట్‌లో పలు మార్పులకు సిద్ధమైన ఐసీసీ త్వరలోనే మరోసారి సమావేశం కానుంది. ఈసారి జరుగబోయే వార్షిక సమావేశం లో కీలక నిర్ణయాలు తీసుకోనుంది. ఈసారి సింగపూర్ వేదికగా మీటింగ్ జరుగనుంది. జూలై మూడో వారంలో ఈ మీటింగ్ నిర్వహించనున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. వరల్డ్ క్రికెట్ కమిటీ సిఫారసుల నేపథ్యంలో సింగపూర్ భేటీపై ఆసక్తి నెలకొంది. అధ్యక్షుడిగా జై షా బాధ్యతలు చేపట్టిన తర్వాత జరుగుతున్న తొలి వార్షిక సమావేశం ఇదే కావడం విశేషం. ఈ మధ్యే జింబాబ్వేలోని హరారే వేదికగా ఐసీసీ కీలక సమావేశంలో జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు అందరూ వార్షిక సమావేశం వేదిక, తేదీలపై చర్చించారు. ఐసీసీ డిప్యూటీ ఛైర్మన్ అయిన ఇమ్రాన్ ఖవాజా ప్రతిపాదన మేరకు సింగపూర్‌లో క్రికెట్ పురోగతికి అవసరమైన తీర్మానాలు తీసుకోవాలని నిర్ణయించారు. సౌరభ్ గంగూలీ నేతృత్వంలోని క్రికెట్ కమటీ సూచించిన మార్పులు, చేర్పులపై వార్షిక సమావేశంలో కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం ఉంది.

చర్చించే అంశాలు ఇవే.. : ఐసీసీ వార్షిక సమావేశంలో ప్రధానంగా చర్చించే అంశాలు ఇప్పటికే ఖరారు అయ్యాయి. వన్డేల్లో రెండో బంతిని వినియోగించడాన్ని రద్దు చేయడం, టెస్టుల్లో టైమర్‌ను ప్రవేశ పెట్టడం, టీ20ల్లోనూ అండర్ -19 వరల్డ్ కప్ నిర్వహించడం వంటివి ముఖ్యమైనవి. వన్డేలు, టీ20ల్లో అమలు చేస్తున్న టైమర్ విధానం విజయవంతం కావడంతో సుదీర్ఘ ఫార్మాట్‌లోనూ ఈ పద్ధతిని తీసుకురావాలని ఐసీసీ భావిస్తోంది.

ఈ నిబంధన అమల్లోకి వస్తే పూర్తి అయిన 60 సెకన్లలో మరో ఓవర్ వేయాల్సి ఉంటుంది. దాంతో, ఒక్క రోజులో 90 ఓవర్లు పూర్తి చేయడం సాధ్యమవుతుంది. ఇక మూడోది.. వన్డే తరహాలోనే టీ20ల్లోనూ అండర్ -19 వరల్డ్ కప్ పోటీలు నిర్వహించడం. తద్వారా పొట్టి ఫార్మాట్‌కు విశేష ప్రచారం కల్పించాలనేది ఐసీసీ ఉద్దేశం.

# బరిలో దిగేది అప్పుడే!



మెగాస్టార్ చిరంజీవి . దర్శకుడు అనిల్ రావిపూడి కలయికలో ఓ చిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన ఈ సినిమా ఇప్పుడు రెగ్యులర్ చిత్రీకరణకు సిద్ధమవుతోంది. దీనికోసం మే మూడో వారం నుంచి చిరు రంగంలోకి దిగనున్నారని సమాచారం. ఈ తొలి షెడ్యూల్ హైదరాబాద్‌లోనే మొదలు కానున్నట్లు తెలిసింది. దీనికి తగ్గట్లుగా ఇప్పటికే పూర్వ నిర్మాణ పనుల్ని వేగవంతం చేసింది చిత్రబృందం. వినోద ప్రధానంగా సాగే ఈ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో చిరంజీవికి జోడీగా ఇద్దరు నాయికలు కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఒక సీనియర్ భామతో పాటు ఓ యువ నాయికను రంగంలోకి దించే అవకాశముంది. ఇక మరోవైపు ఈ సినిమాలో చిరుతో పాటు వెంకటేశ్  తెర పంచుకోనుండటం దాదాపు ఖాయమైనట్లు తెలిసింది. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందించనుండగా.. సమీర్ రెడ్డి ఛాయా గ్రాహకుడిగా వ్యవహరించనున్నారు.

# అందుకు.. 'గర్వంగా ఉంది నాన్నా' అన్నాడు: కల్యాణ్ రామ్



'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'  సినిమాలోని ఓ సీక్వెన్స్ తన కుమారుడికి బాగా నచ్చిందని, ఇప్పటి వరకూ అలాంటి ఎపిసోడ్‌ను ఇండియన్ సినిమాలో చూడలేదని చెప్పాడని కల్యాణ్‌రామ్ పేర్కొన్నారు. ఆ విషయంలో గర్వంగా ఉంది నాన్నా అని అన్నాడని తెలిపారు. ఆ మూవీ సక్సెస్ ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు.

"మేం అనుకున్నట్టే ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. శ్రీకాంత్ పోషించిన పాత్ర ట్విస్ట్ అదిరిందని చాలామంది చెప్పారు.  తల్లిదండ్రుల విషయంలో మనమెంత బాధ్యతగా ఉంటున్నామని గుర్తుచేసేదే ఈ సినిమా" అని పేర్కొన్నారు. కల్యాణ్‌రామ్ హీరోగా నూతన దర్శకుడు ప్రదీప్ చిలుకూరి తెరకెక్కించిన ఈ చిత్రం శుక్రవారం విడుదలైన సంగతి తెలిసిందే. తల్లీకొడుకులుగా విజయశాంతి- కల్యాణ్‌రామ్‌ల నటన ప్రేక్షకులను ఆకట్టుకుంది.



# విజయవాడలో కీర్తి సురేశ్ సందడి..

ఆంధ్రప్రదేశ్ విజయవాడలో   టాలీవుడ్ స్టార్ నటి, మహానటి కీర్తి సురేశ్ సందడి చేశారు. నగరంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్‌కు వచ్చారు. ఈ సందర్భంగా కీర్తి సురేశ్‌ను చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. నటితో సెల్ఫీలు, ఫొటోలు దిగేందుకు ఎగబడ్డారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.


'నేను శైలజా' అనే మూవీతో తెలుగు ప్రేక్షకులని పలకరించింది కీర్తి సురేశ్. ఆ తర్వాత 'మహానటి'తో ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. ఈ సినిమాతో జాతీయ ఉత్తమనటిగా అవతరించింది. ఆ తర్వాత తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో వరుస పెట్టి సినిమాలు చేస్తోంది. ప్రస్తుతం కీర్తి ఓ క్రేజీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కీర్తి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా వెబ్ సిరీస్ అక్క . బాలీవుడ్ నటి రాధికా ఆప్టే ఇందులో కీలక పాత్రలో నటించబోతుంది.

# 'జాట్' టీమ్ క్షమాపణలు: వివాదాస్పద సన్నివేశం తొలగింపు



'జాట్' లోని మతపరమైన అంశానికి సంబంధించిన ఓ సన్నివేశంపై వచ్చిన విమర్శలపై చిత్ర బృందం స్పందించింది. ఆ సీన్ విషయంలో క్షమాపణలు చెబుతూ సోషల్ మీడియా వేదికగా నోట్ విడుదల చేసింది. "జాట్' చిత్రంలోని ఓ సన్నివేశంపై నెగెటివ్ రియాక్షన్ వచ్చింది. ఆ సీన్ విషయంలో మేం బాధపడుతున్నాం. దాన్ని తొలగించాం. ఏ మతాన్నీ కించపరచడం మా ఉద్దేశం కాదు" అని వివరణ ఇచ్చింది.

# ఓటీటీలోకి విక్రమ్ 'వీర ధీర శూరన్'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.!




తమిళ నటుడు చియన్ విక్రమ్ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'వీర ధీర శూరన్ ' పార్ట్-2'గా రూపొందిన ఈ సినిమాకు ఎస్.యు.అరుణ్ కుమార్ దర్శకత్వం వహించగా.. హెచ్.ఆర్.పిక్చర్స్ బ్యానర్‌పై రియా శిబు నిర్మించింది. మార్చి 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం తమిళంలో మంచి విజయాన్ని అందుకుంది. తాజాగా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఏప్రిల్ 24 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది.

# సుకుమార్ చేతుల మీదుగా దూరదర్శని మూవీ 'అపనా తనామనా' లిరికల్ వీడియో విడుదల




సువిక్షిత్ బొజ్జ, గీతిక రతన్ జంటగా నటిస్తున్న చిత్రం 'దూరదర్శని'. కలిపింది ఇద్దరిని అనేది ఉపశీర్షిక. కార్తికేయ కొమ్మి దర్శకుడు. వారాహ మూవీ మేకర్స్ పతాకంపై బి.సాయి ప్రతాప్ రెడ్డి, జయ శంకర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. 1990వ నేపథ్యంలో అందరి హృదయాలను హత్తుకునే ప్రేమకథగా ఈ చిత్రం రూపొందుతుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రం టైటిల్ టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. దీంతో పాటు నానీడ వెళుతుందా అనే లిరికల్ వీడియో సాంగ్‌కు కూడా అనూహ్యమైన ప్రశంసలు లభించాయి. తాజాగా ఈ చిత్రం నుంచి అనే లిరికల్ వీడియోను పాన్ ఇండియా దర్శకుడు పుష్ప, పుష్ప-2 చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా అందరి ప్రశంసలు అందుకున్న బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్ విడుదల చేశారు.

సింధుజ, శ్రీనివాసన్ ఆలపించిన ఈ బ్యూటిఫుల్‌సాంగ్‌కు సురేష్ బనిశెట్టి సాహిత్యం అందించారు. ఆనంద్ గుర్రాన బాణీలు సమకూర్చారు. ఈ సందర్భంగా దర్శకుడు సుకుమార్ మాట్లాడుతూ " ఈ సినిమా హీరో సువిక్షిత్ నా రూపం వచ్చేటట్లు వరిపొలంలో ఫామింగ్ చేశాడు. నాకు అప్పట్నుంచి పరిచయం ఉంది. తనకి సినిమా అంటే పాషన్. సాంగ్ చాలా బాగుంది. ఈ సినిమా పెద్ద సక్సెస్ కావాలి. ఈ సినిమా అందరికి మంచి విజయం అందించాలి' అన్నారు. హీరో సువిక్షిత్ మాట్లాడుతూ" నా అభిమాన దర్శకుడు, నాకు ఎంతో ఇష్టమైన వ్యక్తి సుకుమార్ చేతుల మీదుగా మా సాంగ్ ఆవిష్కరణ జరగడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉంది. ఈ సినిమా అందరిని 90వ దశకంలోకి తీసుకెళ్లి మీ జ్ఞాపకాల్ని గుర్తుకు తెస్తుంది.

అందరికి వాళ్ల వాళ్ల ప్రేమకథలు కూడా గుర్తుకు వస్తాయి. తాజాగా విడుదలైన ఈ లిరికల్ వీడియో అందరి హృదయాలకు హత్తుకుంటుంది. 1990వ నేపథ్యంలో అందరికి కనెక్ట్ అయ్యే కథ ఇది. బ్యాక్‌డ్రాప్‌కు తగ్గ నటీనటులతో, లోకేషన్స్‌తో ఎంతో సహజంగా తెరకెక్కించిన సినిమా ఇది. ఈ సినిమా కోసం ఎంతో రీసెర్చ్ చేసి దర్శకుడు చిత్రాన్ని రూపొందించాడు. తప్పకుండా చిత్రాన్ని అందరూ ఎంతో బాగా ఎంజాయ్ చేస్తారు"అని తెలిపారు. సువిక్షిత్ బొజ్జ, గీతిర రతన్, భద్రం, కృష్ణా రెడ్డి, కిట్టయ్య, చలపతి రాజు, జెమిని సురేష్, జి.భాస్కర్, భద్రమ్, లావణ్య రెడ్డి, తేజ చిట్టూరు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కథ: నారాయాణ ఆవుల, డైలాగ్స్: కాకర్ల చరణ్, లక్ష్మణ్.కె, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: జె.సుబ్బారెడ్డి, సంగీతం: ఆనంద్ గుర్రాన.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com